RNI No. APTEL/2008/23088

తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తులసి గోల్డ్ లోన్
ఫ్రాంచైజీ ఇవ్వబడును.
మీ సొంత బిజినెస్ కు అద్భుత అవకాశం
9247758597, 9666688146

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:133 SATURDAY ,OCTOBER 24 ,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :133 శనివారం, అక్టోబర్ 24, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



ఎన్నికలు ఎప్పుడొస్తాయా, ఎప్పుడు కేసీఆర్‌ను గెలిపిద్దామా అని ప్రజలు ఎదురుచూస్తున్నారు

దేశ రాజకీయాల్లోనూ రాబోయే రోజుల్లో కేసీఆర్ అత్యంత కీలకం కాబోతున్నారు

తెలంగాణ పత్రిక ప్రతినిధి అంబర్ పేట్: రాష్ట్రంలోనే కాకుండా దేశ రాజకీయాల్లోనూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అత్యంత కీలకంగా మారబోతున్నారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. అంబర్‌పేట్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత ప్రభుత్వ తీరుతో ప్రజలు విసిగిపోయారని, ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయా, ఎప్పుడు కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేసుకుందాం అని ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్నారని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్‌కు ఎప్పుడు ఓటు వేయాలని జనం ఆసక్తిగా చర్చించుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. మిగతా2లో



తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తు 152 మీటర్లే లక్ష్యం

సాగునీటి ప్రాజెక్టుల సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం



తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్ :తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణంపై మహారాష్ట్ర ప్రభుత్వంతో త్వరలోనే చర్చలు జరపనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం (ఎంసీహెచ్‌ఆర్‌డీ) బోధి పెవిలియన్‌లో సాగునీటి ప్రాజెక్టులపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ సూత్రప్రాయంగా అంగీకరించారని, చర్చల్లో 152 మీటర్ల ఎత్తున తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి ఒప్పించేందుకు అవసరమైన పూర్తి సాంకేతిక వివరాలు, నీటి లభ్యత, ముంపు విస్తీర్ణం సమాచారాన్ని సిద్ధం చేయాలని 2లో



తెలంగాణలో 358 మండలాల్లో కరవు

అన్ని శాఖలు సమన్వయంగా పనిచేయాలి

తెలంగాణ పత్రిక : ఎల్‌నినో నేపథ్యంలో రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులను ఎదుర్కోవడానికి అన్నీ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు కరవు పరిస్థితులపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ భేటీలో ఆయన మాట్లాడారు.'రాష్ట్రంలో ప్రాథమికంగా 358 మండలాల్లో కరవు పరిస్థితులను గుర్తించాం. 2లో

డబుల్ బెడ్‌రూమ్, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు ప్రక్రియ వేగవంతం



తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్ :హైదరాబాద్ కోర్ అర్బన్ పరిధిలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు ఈ నెలాఖరులోగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ టవర్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు అంశంపై హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో మంత్రి సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇళ్ల కేటాయింపును అత్యంత పారదర్శకంగా చేపట్టాలని స్పష్టం చేశారు. హౌసింగ్ కార్పొరేషన్ మిగతా2లో

విద్యుత్ పొదుపు, సౌర విద్యుత్ వినియోగంపై సీఎం రేవంత్ రెడ్డి పిలుపు



తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణలో కరువు, విద్యుత్ కొరత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు, ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. విద్యుత్ సమస్యను ఎదుర్కోవడానికి స్వీయ నియంత్రణ ఎంతో ముఖ్యమని సీఎం అన్నారు. పగటిపూట అవసరం లేకుండా లైట్లు వెలిగించవద్దని, అవసరం లేని సమయంలో ఏసీల వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లోనూ విద్యుత్ పొదుపు చర్యలను అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఎల్ నినో ప్రభావంపై వాస్తవాలను దాచిపెట్టడం సమస్యను మరింత తీవ్రతరం 2లో



భూ అక్రమాలపై

ముగ్గురు రెవెన్యూ అధికారుల సస్పెన్షన్

సర్వే నంబర్లలో భూ లావాదేవీలపై విచారణ

తప్పుడు నివేదికలు సమర్పించారనే ఆరోపణలు

పోలీసులకు క్రిమినల్ ఫిర్యాదు

ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రాధాన్యం

సూర్యాపేట అక్టోబర్ 23 ।తెలంగాణ పత్రిక ।జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళానాయక్ సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్: భూముల లావాదేవీల్లో అవకతవకలు, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించారనే ఆరోపణలపై ముగ్గురు రెవెన్యూ అధికారులపై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ కఠిన చర్యలు తీసుకున్నారు. హుజూర్‌నగర్ తహసీల్దార్ బి. కవిత, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కాశీం షరీఫ్, గ్రామ పాలన అధికారి మిగతా2లో

హైదరాబాద్‌లో తాగునీటి కొరతకు చెక్..



'గ్రీన్ వాటర్' సరఫరాకు జలమండలి ప్రణాళిక

- హైదరాబాద్‌లో 'గ్రీన్ వాటర్' సరఫరాకు జలమండలి సన్నాహాలు
- తాగునీటి వనరులపై ఒత్తిడి తగ్గించడమే ప్రధాన లక్ష్యం
- కోకాపేటలో గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటుకు పరిశీలన
- నిర్మాణాలు, పరిశ్రమలకు శుద్ధి చేసిన నీటిని అందించే యోచన
- నీటి నాణ్యత, సరఫరాపై కఠిన నిబంధనలకు అధికారులకు ఆదేశాలు

వివరాలు 2లో.

డంపింగ్ యార్డ్ కాలుష్యంపై నిరాహార దీక్ష చేస్తా



- జవహర్ నగర్ డంప్ యార్డ్‌పై ఆమరణ దీక్ష చేస్తానన్న మల్లారెడ్డి
- రోజుకు ఇద్దరు అనుమానాస్పదంగా చనిపోతున్నారని ఆవేదన
- డంపింగ్ యార్డ్‌ను వెంటనే తరలించాలని డిమాండ్

2

తెలంగాణలో మూడు వేల మంది రైతుల మృతి



సిద్దిపేట, అక్టోబర్15: కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతు బీమా ద్వారా లక్షా 28 వేల కుటుంబాలకు సాయం అందిందని స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి బంద్ చేశారని మండిపడ్డారు. రైతు బీమా పథకం బాగుందని.. కొనసాగించాలని ఈ ప్రభుత్వాన్ని తాను పలుమార్లు కోరానని ఆయన వివరించారు. రాష్ట్రంలో మూడు వేల మంది రైతులు చనిపోయారని.. ఆ కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేట నియోజకవర్గంలో 22 కుటుంబాలు రైతు బీమా లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. బీమా విషయంలో రైతులకు ఎలాంటి భరోసా ఇస్తుందని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. కొత్త బీమా పథకం మిగతా2లో

తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తు 152 మీటర్లే లక్ష్యం
సాగునీటి ప్రాజెక్టుల సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ సూత్రప్రాయంగా అంగీకరించారని, చర్చల్లో 152 మీటర్ల ఎత్తున తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి ఒప్పించేందుకు అవసరమైన పూర్తి సాంకేతిక వివరాలు, నీటి లభ్యత, ముంపు విస్తీర్ణం సమాచారాన్ని సిద్ధం చేయాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. బ్యారేజీని 152 మీటర్ల ఎత్తున నిర్మిస్తే సుమారు 2,300 ఎకరాలు, 150 మీటర్ల ఎత్తున నిర్మిస్తే వెయ్యి ఎకరాల్లోపే ముంపు ప్రభావం ఉంటుందని అధికారులు వివరించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా, అటవీ ప్రాంత ప్రజలకు లబ్ధి చేకూర్చేలా ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని సీఎం స్పష్టం చేశారు. బ్యారేజీ ఎత్తుపై స్పష్టత వచ్చాక ఎల్లంపల్లి వరకు నీటిని తెచ్చే రూట్ డిజైన్లు, భూసేకరణపై దృష్టి సారించాలని సూచించారు. మరోవైపు దక్షిణ తెలంగాణలో పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు నీటి కేటాయింపులకు ఎలాంటి ఆటంకం లేకుండా డిండి ప్రాజెక్టుకు 0.5 టీఎంసీలు, అచ్చంపేట ఎత్తిపోతల పథకానికి 0.1 టీఎంసీల నీటిని ఏదుల రిజర్వాయర్ నుంచి ఎత్తిపోసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ రెండు ప్రాజెక్టులకు కలిపి శ్రీశైలం, నార్లాపూర్ నుంచి అదనంగా నీటిని సమకూర్చుకునేలా అధ్యయనం చేసి డిజైన్లు రూపొందించాలని తెలిపారు. ఈ సమావేశంలో డిండి, అచ్చంపేట ప్రాజెక్టుల నీటి తరలింపు అంచనా వ్యయాలపై అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, శ్రీధర్ బాబు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఎన్నికలు ఎప్పుడొస్తాయా, ఎప్పుడు కేసీఆర్‌ను గెలిపిద్దామా అని ప్రజలు ఎదురుచూస్తున్నారు

అంబర్‌పేట్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత ప్రభుత్వ తీరుతో ప్రజలు విసిగిపోయారని, ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయా, ఎప్పుడు కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేసుకుందాం అని ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్నారని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్‌కు ఎప్పుడు ఓటు వేయాలని జనం ఆసక్తిగా చర్చించుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. కేవలం రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలోనూ కేసీఆర్ పాత్ర భవిష్యత్తులో అత్యంత కీలకమని, దేశ రాజకీయాలను ప్రభావితం చేసే స్థాయికి ఆయన ఎదుగుతారని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని, ప్రజల్లోకి వెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

తెలంగాణలో 358 మండలాల్లో కరవు.. అన్ని శాఖలు సమన్వయంగా పనిచేయాలి

ఎల్‌నినో నేపథ్యంలో రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులను ఎదుర్కోవడానికి అన్నీ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు కరవు పరిస్థితులపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ భేటీలో ఆయన మాట్లాడారు.'రాష్ట్రంలో ప్రాథమికంగా 358 మండలాల్లో కరవు పరిస్థితులను గుర్తించాం. 324 మండలాల్లో ఆందోళనకర స్థాయిలో భూగర్భ జలాలు తగ్గుతున్నాయి. రాష్ట్ర రిజర్వాయర్లలో 470 టీఎంసీలకు గాను ప్రస్తుతం 170 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో వరి సాగు వద్దు.. ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలి. ఈ క్రమంలో ప్రజలకు ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించాం. తాగునీరు, సాగునీటి సంరక్షణకు ప్రత్యేక ప్రణాళికలను రూపొందిస్తున్నాం. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు రాకుండా చర్యలు చేపడుతున్నాం. ప్రతి వారం కరవు పరిస్థితులపై సమీక్షించాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశాం. ఇప్పటికే ప్రతీ జిల్లా కలెక్టర్‌కు రూ. కోటి చొప్పున అత్యవసర నిధులను విడుదల చేశాం' అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు ప్రక్రియ వేగవంతం..

క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ టవర్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు అంశంపై హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో మంత్రి సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇళ్ల కేటాయింపును అత్యంత పారదర్శకంగా చేపట్టాలని స్పష్టం చేశారు. హౌసింగ్ కార్పొరేషన్ రూపొందించిన ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా ఆన్‌లైన్ విధానంలో డ్రా నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు. ప్రజల్లో నమ్మకం పెంచేందుకు ఈ లాటరీ ప్రక్రియను ప్రత్యక్ష ప్రసారం చేయడంతో పాటు యూట్యూబ్‌లో కూడా అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. క్యూర్ పరిధిలో మూడు విడతల్లో లక్ష ఇందిరమ్మ ఫ్లాట్లను నిర్మిస్తామని, దీనికిగాను పేదలకు అందుబాటులో ఉండే ప్రాంతాల్లో యుద్ధప్రాతిపదికన స్థలాలను గుర్తించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్, గృహనిర్మాణ ప్రత్యేక కార్యదర్శి వి.పి.గౌతమ్, మూడు జిల్లాల కలెక్టర్లు మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ కాలుష్యంపై నిరాహార దీక్ష చేస్తా

మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యపై స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా త్వరలోనే ఆమరణ నిరాహార దీక్షకు దిగుతానని ఆయన ప్రకటించారు. జవహర్ నగర్‌పై ఓ అమెరికన్ యూనివర్సిటీ విడుదల చేసిన సర్వే ఫలితాలు తనను తీవ్రంగా కలచివేశాయని అన్నారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి భావోద్వేగంతో మాట్లాడారు. "జవహర్ నగర్ నా నియోజకవర్గంలో ఉంది. అది నా గుండెకాయ. ప్రపంచంలోనే అత్యధికంగా మీథేన్ విషవాయువులు విడుదలవుతున్న ప్రాంతాల్లో జవహర్ నగర్ 4వ స్థానంలో ఉందని సర్వే చెప్పడం ఆందోళన కలిగిస్తోంది. ఈ ప్రాంతంలో రోజుకు కనీసం ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పద స్థితిలో మరణిస్తున్నారు. వారి మృతికి కారణాలు తెలియడం లేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పందించాలని మల్లారెడ్డి కోరారు. డంపింగ్ యార్డ్‌ను వెంటనే తరలించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. 2006లో డంపింగ్ యార్డ్ నిర్వహణకు రాంకీ సంస్థతో ఒప్పందం జరిగిందని, కానీ ఆ సంస్థ నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రాంతం విషవలయంగా మారిందని ఆయన ధ్వజమెత్తారు.

విద్యుత్ పొదుపు, సౌర విద్యుత్ వినియోగంపై సీఎం రేవంత్ రెడ్డి పిలుపు

ప్రభుత్వ కార్యాలయాల్లోనూ విద్యుత్ పొదుపు చర్యలను అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఎల్ నినో ప్రభావంపై వాస్తవాలను దాచిపెట్టడం సమస్యను మరింత తీవ్రతరం చేస్తుందని వ్యాఖ్యానించారు. సంప్రదాయ విద్యుత్‌పై ఆధారపడటాన్ని తగ్గించేందుకు సౌర విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇళ్లపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా సొంత అవసరాలకు విద్యుత్ ఉత్పత్తి చేసుకోవడంతో పాటు, మిగులు విద్యుత్‌ను విక్రయించి ఆదాయం పొందే అవకాశం ఉంటుందని వివరించారు. తన స్వగ్రామమైన కొండారెడ్డిపల్లిలో ఇళ్లపై సోలార్ విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని, మిగులు విద్యుత్ విక్రయించడం ద్వారా గ్రామస్తులకు ఆదాయం లభించిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే ఎండాకాలంలో చుక్క నీరు కూడా దొరకని పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉందని పేర్కొంటూ, వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించడం ద్వారా సంక్షోభాన్ని ఎదుర్కోవచ్చని తెలిపారు. కరువు పరిస్థితులు తీవ్రతరం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నీటి లభ్యత తగ్గితే వ్యవసాయంతో పాటు పశువులు, ఇతర మూగజీవాలపై కూడా ప్రభావం పడుతుందన్నారు. నోరు లేని మూగజీవాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని రైతులు వరి సాగును తగ్గించి, తక్కువ నీటితో పండే ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలని సూచించారు. వ్యవసాయ నిర్ణయాలు తీసుకునే ముందు నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణంపై బీఆర్ఎస్ నాయకులను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రాజెక్ట్ పేరుతో లక్ష కోట్ల రూపాయల దోపిడీకి బీఆర్ఎస్ ప్రణాళిక వేసిందని ఆరోపించారు. బొగ్గు అందుబాటులో ఉన్న ప్రాంతంలో కాకుండా యాదాద్రిలో పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్ట్ నిర్ణయాలు, ఖర్చులపై బీఆర్ఎస్ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కరువు, ఎల్ నినో ప్రభావం, విద్యుత్ అవసరాల పెరుగుదల వంటి సవాళ్లను ఎదుర్కోవడానికి ప్రభుత్వం, ప్రజలు సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

భూ అక్రమాలపై ముగ్గురు రెవెన్యూ అధికారుల సస్పెన్షన్

హుజూర్‌నగర్ తహసీల్దార్ బి. కవిత, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కాశీం షరీఫ్, గ్రామ పాలన అధికారి (జీపీవో) ఎస్.కె. జానీ పాషాలను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. శాఖాపరమైన విచారణ పెండింగ్‌లో ఉండగానే ఈ చర్యలు చేపట్టడం ప్రాధాన్యం సంతరించుకుంది.

సర్వే నంబర్లలో భూ లావాదేవీలపై విచారణ

హుజూర్‌నగర్ గ్రామం, మండల పరిధిలోని సర్వే నంబర్లు 458, 281లో భూముల లావాదేవీలకు సంబంధించి అవకతవకలు జరిగినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. హుజూర్‌నగర్ ఆర్డీవో సమర్పించిన నివేదికల ఆధారంగా జిల్లా యంత్రాంగం ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించింది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు (ఎన్ఎస్పీ) సాగునీటి కాలువలకు సంబంధించిన భూములు, భూ సంస్కరణల చట్టం పరిధిలోని భూముల విషయంలో పాత రెవెన్యూ రికార్డులు, గత విచారణలు, న్యాయ స్థానాల ఉత్తర్వులను పూర్తిస్థాయిలో పరిశీలించకుండానే లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు.

తప్పుడు నివేదికలు సమర్పించారనే ఆరోపణలు

ప్రభుత్వ భూముల పరిరక్షణ, భూ పరిమితి చట్ట నిబంధనల అమలు పర్యవేక్షణ సంబంధిత అధికారుల బాధ్యత. అయితే భూముల వాస్తవ స్థితి, భూ పరిమితి చట్టానికి సంబంధించిన వివరాలు, ఎన్ఎస్పీ కాలువ భూముల రికార్డులను సక్రమంగా పరిశీలించకుండానే తప్పుడు ధ్రువీకరణ నివేదికలు సమర్పించినట్లు విచారణలో గుర్తించినట్లు సమాచారం. అందుబాటులో ఉన్న రికార్డులు, న్యాయస్థానాల ఉత్తర్వులను పరిగణనలోకి తీసుకోకపోవడాన్ని విధుల పట్ల నిర్లక్ష్యంగా భావించారు.

పోలీసులకు క్రిమినల్ ఫిర్యాదు

ఎన్ఎస్పీ కాలువ భూములు, భూ పరిమితి చట్ట పరిధిలోని భూములను అక్రమంగా బదలాయించేందుకు ప్రయత్నించారనే ఆరోపణలపైనా అధికారులు చర్యలు చేపట్టారు. రిజిస్ట్రేషన్ సమయంలో తప్పుడు డిక్లరేషన్లు సమర్పించినట్లు వచ్చిన ఆరోపణలపై సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు క్రిమినల్ ఫిర్యాదు చేశారు.

ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రాధాన్యం

ప్రభుత్వ భూములు, ముఖ్యంగా సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూములను పరిరక్షించడం రెవెన్యూ అధికారుల ప్రధాన బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. భూ పరిమితి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం లేదా అవకతవకలకు పాల్పడితే బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భూ లావాదేవీల్లో పారదర్శకత, ప్రభుత్వ భూముల రక్షణ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమనే సంకేతాన్ని ఈ చర్యలు ఇచ్చాయి.

తెలంగాణలో మూడు వేల మంది రైతుల మృతి

సిద్దిపేట, అక్టోబర్15: కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతు బీమా ద్వారా లక్షా 28 వేల కుటుంబాలకు సాయం అందిందని స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి బంద్ చేశారని మండిపడ్డారు. రైతు బీమా పథకం బాగుందని.. కొనసాగించాలని ఈ ప్రభుత్వాన్ని తాను పలుమార్లు కోరానని ఆయన వివరించారు. రాష్ట్రంలో మూడు వేల మంది రైతులు చనిపోయారని.. ఆ కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేట నియోజకవర్గంలో 22 కుటుంబాలు రైతు బీమా లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. బీమా విషయంలో రైతులకు ఎలాంటి భరోసా ఇస్తుందని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. కొత్త బీమా పథకం వచ్చింది లేదు.. అవుతుందో లేదో తెలియదని పెదవి విరిచారు. అంతవరకు ఈ కుటుంబాల పరిస్థితి ఏమిటని ప్రభుత్వాన్ని నిలదీశారు. బీఆర్ఎస్ తీసుకొచ్చిన రైతు బీమా పథకాన్ని దేశం మొత్తం అభినందించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రైతులకు కేసీఆర్ 24 గంటల కరెంట్ ఇస్తే.. ఇప్పుడు అయిదారు గంటలు కూడా రావడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ఈ బాధ్యత ముఖ్యమంత్రిదని అన్నారు. కానీ విద్యుత్ కోతల విషయంలో ఉన్నతాధికారులను సస్పెండ్ చేస్తా అంటే ఎలా అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్ రావు సూటిగా ప్రశ్నించారు. మూడు నెలల నుంచి రైతు బీమా ఆగిపోయిందని.. ఆ విషయం మీకు తెలుసా? లేదా? అని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. ఈ రైతు కుటుంబాలను వెంటనే ఆదుకోవాలని ప్రభుత్వానికి ఆయన స్పష్టం చేశారు. రైతు బీమా పథకాన్ని ఎందుకు బంద్ చేశారు.. కేసీఆర్‌కు పేరు వస్తుందనా? లేక రైతుల మీద మీకు ప్రేమ లేగనా? అంటూ సీఎం రేవంత్‌కు చురకలంటించారు. వెంటనే ఈ బాధిత రైతు కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వానికి సూచించారు. ఎల్ఐసీలో రైతు ప్రీమియం కట్టాలని ప్రభుత్వానికి స్పష్టం చేశారు. ప్రభుత్వం స్పందించక పోతే బాధిత రైతు కుటుంబాలతో సీఎం ఇంటిని ముట్టడిస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు హెచ్చరించారు. గురువారం సిద్దిపేటలో రైతు బీమా రాని కుటుంబాలతో ఎమ్మెల్యే హరీశ్ రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారి సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆయా కుటుంబాలకు భరోసా కల్పించారు. ఈ సమావేశంలో తమ సమస్యలను ఎమ్మెల్యే హరీశ్ రావు దృష్టికి బాధిత కుటుంబాలు తీసుకెళ్లాయి. ఈ నేపథ్యంలో హరీశ్ రావు పై విధంగా స్పందించారు.

హైదరాబాద్‌లో తాగునీటి కొరతకు చెక్.. 'గ్రీన్ వాటర్' సరఫరాకు జలమండలి ప్రణాళిక

హైదరాబాద్‌లో పెరుగుతున్న నీటి అవసరాలు, తాగునీటి వనరులపై ఒత్తిడిని తగ్గించేందుకు జలమండలి (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ) వినూత్న ప్రణాళికతో ముందుకొచ్చింది. ప్రస్తుతం ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో భవిష్యత్తులో తాగునీటి కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా శుద్ధి చేసిన మురుగునీటిని (ట్రీటెడ్ వాటర్) నిర్మాణ పనులు, పారిశ్రామిక అవసరాలు, రోడ్ల శుభ్రత వంటి పనులకు అందించేందుకు 'గ్రీన్ వాటర్' సరఫరా వ్యవస్థను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. దీనికోసం నగర శివారులోని కోకాపేటలో ప్రత్యేకంగా ఒక గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలిస్తోంది. ఈ కేంద్రం అందుబాటులోకి వస్తే, అత్యంత విలువైన తాగునీటిని ఇతర అవసరాలకు వాడటాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. ఈ ప్రణాళిక అమలు సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ కె. అశోక్‌రెడ్డి గురువారం కోకాపేటలో పర్యటించారు. అక్కడి నీటి నాణ్యత పరీక్షల ప్రయోగశాలను సందర్శించి, శుద్ధి చేసిన నీటి నాణ్యతను ఎలా పరీక్షిస్తున్నారు, ఏయే ప్రమాణాలు పాటిస్తున్నారనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయాలంటే నాణ్యత విషయంలో రాజీ పడరాదని, నిరంతర పర్యవేక్షణ అత్యంత కీలకమని స్పష్టం చేశారు. జలమండలి అధికారులతో పాటు 'తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి' (టీజీఎస్‌పీసీబీ) అధికారులు సమన్వయంతో పనిచేసి, నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా నీటి పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు. నీటి నాణ్యత పరీక్షల ఫలితాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఎండీ అశోక్‌రెడ్డి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దీనివల్ల జలమండలి ప్రధాన కార్యాలయం నుంచే నీటి నాణ్యతను నేరుగా పర్యవేక్షించేందుకు వీలవుతుందని తెలిపారు. ఇందుకు అవసరమైన సాంకేతిక మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు ఐటీ విభాగంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ విధానం వల్ల పర్యవేక్షణలో పారదర్శకత పెరగడమే కాకుండా సరఫరా వ్యవస్థను మరింత సమర్థంగా నిర్వహించవచ్చని వివరించారు. గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్‌లో ట్యాంకర్లకు నీటిని నింపే ప్రక్రియపైనా అశోక్‌రెడ్డి పలు కీలక సూచనలు చేశారు. ప్రతి ట్యాంకర్ సామర్థ్యాన్ని బట్టి నీటిని నింపేందుకు పరిమితులు విధించాలని ఆదేశించారు. ఏ ట్యాంకర్‌కు ఎంత నీటిని సరఫరా చేశారనే వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని, పరిమితికి మించి నీరు నింపకుండా ఆటోమేటిక్ కంట్రోల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని తెలిపారు. ట్యాంకర్లు నిండిన తర్వాత అదనంగా మిగిలే నీరు వృథా కాకుండా, దాన్ని తిరిగి సమీపంలోని చెరువుకు మళ్లించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని చెప్పారు.

నూకపల్లి డబుల్ బెడ్రూం కాలనీలో చెత్త వాహనాలను అడ్డుకున్న కాలనీ వాసులు

-డంపింగ్ యార్డులో చెత్త ఆసుపత్రి వ్యర్థాలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆందోళన

జగిత్యాల, అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక):





జగిత్యాల అర్బన్ నూకపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీ వాసులు తమ కాలనీ సమీపంలోని డంపింగ్ యార్డులోకి చెత్త తరలించే వాహనాలను అనుమతించబోమంటూ మెయిన్ రోడ్డుపై ధర్నా నిర్వహించారు. డంపింగ్ యార్డులోకి వెళ్లే చెత్త వాహనాలను అడ్డుకుని తమ నిరసనను వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డులో వేస్తున్న చెత్తతో పాటు ఆసుపత్రి వ్యర్థాల కారణంగా దట్టమైన పొగ వెలువడుతూ చుట్టుపక్కల కాలనీలను కమ్మేస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల ముఖ్యంగా వృద్ధులు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాలనీ వాసుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

రైతులను మోసం చేస్తున్న రైస్ మిల్లర్లు

-కుమ్మక్కై బయటి వ్యాపారులను రానివ్వని రైస్ మిల్లర్లు

-క్వింటాలుకు రూ.3700 నుండి 3300 కు ధర దింపేశారని ఆవేదన

-అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్న రైతులు.

కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 23.





కోటగిరి మండలంలోని బాయిల్డ్ రైస్ మిల్లర్లు కుమ్మక్కై బయటి వ్యాపారులను రానివ్వకుండా వడ్ల ధరలను తగ్గించి రైతులను మోసం చేస్తున్నారని కోటగిరి రైతులు మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు. కోటగిరి మండల కేంద్రంలో కొందరు రైతులు మీడియాతో మాట్లాడుతూ... రెండు రోజుల క్రితం సన్న వడ్లకు క్వింటాలకు రూ.3700 నుండి రూ.3800 ఉన్న ధరను ప్రస్తుతం రూ.3300 నుండి రూ.3400కు స్థానిక రైస్ మిల్లర్లు కుమ్మక్కై తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితం వడ్ల కొంటామని రైస్ మిల్లర్లు చెప్పడంతో వరి కోశానని కోసిన తర్వాత రేట్లు తగ్గిపోయాయని చెబుతున్నారని సాధక్ అనే రైతు చెప్పారు. ఈసారి ధరలు ఆశించిన స్థాయిలో ఉండడంతో రైతులకు మంచి లాభాలు వస్తాయని అనుకుంటే ఇంతలో రైస్ మిల్లర్లు కుమ్మక్కై రైతులను దగా చేస్తున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం వడ్లకు రేటు పెరగడంతో గత సీజన్లో రూ.2200 రైస్ మిల్లర్లు కొన్న వడ్లకు ప్రస్తుతం బియ్యం తీసి రూ.8వేలకు క్వింటాలు బియ్యం అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. కొత్త వడ్లు రైస్ మిల్లులకు చేరకముందే బియ్యం ధరలు ఎలా పెంచుతారని రైతులు ప్రశ్నించారు. రైతులకు ధర రూ.300 ఎక్కువ వస్తే ఓర్చుకోని రైస్ మిల్లర్లు గతసారి తక్కువ ధరకు కొన్న వడ్లకు బియ్యం తీసి రూ.8 వేల నుండి రూ.10 వేల రూపాయలకు క్వింటాలు బియ్యం ఎలా అమ్ముతారని దీని ద్వారా రైస్ మిల్లర్లకు కోట్ల రూపాయల లాభం వస్తుంది అని చెప్పారు. అలాంటి రైస్ మిల్లర్లు రైతులకు మాత్రం ధర ఎక్కువ వస్తే తగ్గించేందుకు కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను మోసం చేస్తున్న రైస్ మిల్లర్లపై అధికారులు, జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలని రైతులకు నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు సాధక్, మామిడి సాయిలు, మామిడి శ్రీనివాస్, చిత్తరి శ్రీనివాస్, ఆకుల ప్రవీణ్,కర్నె పోశెట్టి,తోట సాయిలు,పత్తి శంకర్,పత్తి దత్తు తదితరులు పాల్గొన్నారు.

సఫాయి బస్తి ఏరియాలో కార్డన్ అండ్ సెర్చ్







-ఆపరేషన్ -- 49 వాహనాలపై జరిమానాలు, 87 మద్యం సీసాలు స్వాధీనం.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 23

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సఫాయి బస్తి ఏరియాలో శుక్రవారం తెల్లవారుజామున 4:00 గంటల నుంచి ఉదయం 7:00 గంటల వరకు కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ పర్యవేక్షణలో సబ్ డివిజన్ పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు లేని 47 ద్విచక్ర వాహనాలు, 2 త్రిచక్ర వాహనాలను గుర్తించి మొత్తం 49 వాహనాలపై చట్టప్రకారం జరిమానాలు విధించారు. అదేవిధంగా 87 ఐఎంఎఫ్ఎల్ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమంలో భాగంగా డీఎస్పీ ఆదినారాయణ స్థానికులతో మాట్లాడుతూ గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ఎన్డీపీఎస్ చట్టం కింద ఎదురయ్యే చట్టపరమైన పరిణామాలపై అవగాహన కల్పించారు. గంజాయి సేవించే వ్యక్తుల గురించి లేదా మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి డీ-అడిక్షన్ కేంద్రాలకు తరలించి, అవసరమైన చర్యలు చేపట్టేందుకు పోలీసులకు సహకరించాలని కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను నిరంతరం గమనిస్తూ, వారు ఎవరితో స్నేహం చేస్తున్నారు, ఎక్కడికి వెళ్తున్నారు అనే విషయాలపై తగిన పర్యవేక్షణ ఉంచాలని సూచించారు. పేకాట, జూదం, మట్కా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు. సైబర్ నేరాల నియంత్రణలో భాగంగా ఓటీపీ, యూపీఐ మోసాలు, నకిలీ ఫోన్ కాల్స్, అనుమానాస్పద లింకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని, ప్రాంతంలో మతసామరస్యాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో సీఐలు ఇంద్రసేనారెడ్డి, జితేందర్‌తో పాటు పోలీసు అధికారులు, సుమారు 80 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సూర్యాపేట జిల్లాలో 17 ఏళ్ల బాలిక అనుమానాస్పద మృతి

-ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో కాలిన గాయాలతో మృతదేహం గుర్తింపు

-కూతురిని హత్య చేశారంటూ కుటుంబ సభ్యుల ఆరోపణలు

-యువకుడిపై అనుమానం వ్యక్తం చేస్తున్న బాలిక తండ్రి.. ఘటనాస్థలంలో పోలీసుల దర్యాప్తు

సూర్యాపేట । అక్టోబర్ 23 । తెలంగాణ పత్రిక । జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళా నాయక్



సూర్యాపేట: జిల్లాలోని ఆత్మకూరు (ఎస్) మండలం బోడ తండాలో 17 ఏళ్ల బాలిక అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం కలకలం రేపింది. గ్రామ సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద కాలిన గాయాలతో ఉన్న బాలిక మృతదేహాన్ని గుర్తించినట్లు సమాచారం. బాలిక మృతిపై కుటుంబ సభ్యులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తుండటంతో ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

మృతిపై కుటుంబ సభ్యుల అనుమానాలు

తమ కుమార్తె మృతికి ఓ యువకుడే కారణమని, ఆమెను హత్య చేసి ఉంటారని బాలిక కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. బాలిక తండ్రి సైతం ఓ యువకుడిపై అనుమానం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, ఈ ఆరోపణలు ఇంకా నిర్ధారణ కావాల్సి ఉంది.

మృతదేహం సమీపంలో బైక్?

బాలిక మృతదేహం ఉన్న ప్రాంతంలో ఓ యువకుడికి చెందినదిగా భావిస్తున్న ద్విచక్ర వాహనం రాత్రి నుంచి అక్కడే నిలిపి ఉన్నట్లు స్థానికుల ద్వారా సమాచారం అందుతోంది. బాలిక కోసం గాలిస్తున్న సమయంలో ఓ వ్యక్తి అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు కూడా ప్రచారం జరుగుతోంది. ఈ వివరాలపై పోలీసులు విచారణ జరిపితేనే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

పోలీసుల దర్యాప్తు

సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలన చేపట్టినట్లు తెలుస్తోంది. బాలిక మృతికి గల కారణాలు, కాలిన గాయాలు ఎలా ఏర్పడ్డాయి, ఘటనకు ముందు ఏం జరిగింది అనే కోణాల్లో విచారణ కీలకంగా మారింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, వైద్య నివేదిక ఆధారంగా మరణానికి గల కారణాలను నిర్ధారించాల్సి ఉంది. బాలిక మృతి ప్రమాదవశాత్తూ జరిగిందా, విద్యుత్ షాక్ కారణమా, లేక మరేదైనా కారణం ఉందా అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. ప్రస్తుతం ఘటనకు సంబంధించి పలు అనుమానాలు వ్యక్తమవుతున్నప్పటికీ, పోలీసుల దర్యాప్తు, వైద్య నివేదిక అనంతరమే పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. మైనర్ బాలిక మృతిపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కుటుంబ సభ్యులు, స్థానికులు కోరుతున్నారు.

గవర్నర్ కోట ఎమ్మెల్సీ పదవిని బీసీలకు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీధర్ డిమాండ్

కరీంనగర్ జిల్లా అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)



నవంబర్ రెండవ వారంలో భర్తీ కానున్న గవర్నర్ కోట నామినేటెడ్ ఎమ్మెల్సీ పదవి బీసీలకు కేటాయించాలని అధికార పార్టీ బీసీ అభ్యర్థులకు బీసీ ఉద్యమానికి బలహీన వర్గాల కోసం జీవితాలనే త్యాగం చేస్తున్న బీసీ నాయకులకు మద్దతు ఇవ్వాలని బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ తెలిపారు బలహీన వర్గాల సమస్యలు నిరుద్యోగ సమస్యలు విద్యార్థుల సమస్యల కొరకు పోరాటం చేసే అవకాశానికి గవర్నర్ కోట ఎమ్మెల్సీగా బీసీల నుండి ఎలాంటి పోటీ చేయకుండా పార్టీలు అవకాశం కల్పించాలని బీసీ సంఘాల పక్షాన అధికార పార్టీలను కోరడం జరుగుతుందని తెలిపారు ఇలా బీసీ నాయకులకు మద్దతు ప్రకటిస్తే బీసీల సంక్షేమానికి పార్టీలు కట్టుబడి ఉన్నాయని తెలుస్తుంది కాబట్టి అన్ని పార్టీలు ఆలోచించాలని బీసీ సంక్షేమ సంఘం పక్షాన కోరుతున్నాము.

దేవిక్ నందన్‌కు ఆశీస్సులు అందించిన కుంజ సూర్య



మంగపేట, అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక):

ములుగు జిల్లా మంగపేట మండలంలోని అఖినపెల్లి మల్లారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజమల్ల సుకుమార్--సంధ్య దంపతుల కుమారుడు దేవిక్ నందన్ అన్నప్రాసన వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క తనయుడు, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కుంజ సూర్య రామ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి హాజరయ్యారు. చిన్నారి దేవిక్ నందన్‌ను ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు, జాతీయ సుగంధ ద్రవ్యాల మండలి డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి, ములుగు జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు అయ్యోరి యానయ్య, ములుగు మార్కెట్ కమిటీ సభ్యులు కొమురం బాలన్న, లక్కీ వెంకన్న, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లికొండ యాదగిరి, యువజన కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి ఎడ్ల నరేష్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యుడు మురుకుట్ల నరేందర్, మండల ప్రధాన కార్యదర్శి కొంకతి సాంబశివరావు, జంగం భానుచందర్, ఎంపెల్లి వీరాస్వామి, మూగల చంటి, పుల్లూరి తిరుపతి, గద్దల సాయి, చెట్టిపెల్లి ముకుందం, తాలూక సంపత్, బోడ బొరయ్య, లంజపెల్లి కిరణ్, బూర్గుల సతీష్, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

వరి సాగు తగ్గించి ఆరుతడి పంటలపై దృష్టి సారించాలి

-భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి.. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలి: జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

-అవుతాపురం రైతు వేదికలో రైతు అవగాహన సదస్సు

పెద్దవంగర, అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక):



భూగర్భ జలాలు అడుగం టుతున్న నేపథ్యంలో రైతు లు వరి సాగును తగ్గించి, ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని మహబూ బాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సూచించారు. వర్షపాతం ఆశించిన స్థాయిలో లేకపోవడం, నీటి వనరులపై ఒత్తిడి పెరుగుతున్న పరిస్థితుల్లో రైతులు పంటల ఎంపిక విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అధికంగా వరి సాగు చేయడం వల్ల నీటి కొరత ఏర్పడి రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. శుక్రవారం పెద్దవంగర మండలం అవుతాపురం (క్లస్టర్) గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన రైతు అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. భవిష్యత్తులో విద్యుత్ సరఫరాపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని, భూగర్భ జలాలు మరింత తగ్గకుండా రైతులు నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. రైతులు తమ భూములకు, అందుబాటులో ఉన్న నీటి వనరులకు అనుగుణంగా పంటలను ఎంచుకోవాలని, వరికి ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో సాగు చేయగల

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

భీమేశ్వరాలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, అక్టోబర్, 23, తెలంగాణ పత్రిక.





రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి క్షేత్రంలో భక్తుల రద్దీ భారీగా పెరిగింది.శుక్రవారం పర్వదినం కావడం, దీనికితోడు దసరా, బతుకమ్మ సెలవులు ముగింపు దశకు చేరుకోవడంతో క్షేత్రానికి భక్తులు పోటెత్తారు.తెలంగాణ నలుమూలల నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.వేకువజాము నుంచే స్వామివారి దర్శనార్థం బారులు తీరిన భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీ భీమేశ్వర స్వామి వారికి కోడె మొక్కులు, విశేష అభిషేకాలు, అన్నపూజలు, కుంకుమ పూజలు సమర్పించారు.ఆలయ అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రద్దీ దృష్ట్యా క్యూ లైన్లు, తాగునీరు, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించారు.

బైక్‌ను ఢీకొట్టిన ఆటో.. పంచాయతీ కార్యదర్శికి తీవ్ర గాయాలు



కల్వకుర్తి అక్టోబర్ 23 తెలంగాణ పత్రిక



ఆమనగల్లు ఖానాపూర్ పలుగుగుట్ట సమీపంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వెల్జాల్ గ్రామపంచాయతీ కార్యదర్శి వాజీద్ ఆమనగల్లు నుంచి వెల్జాల్‌కు బైక్‌పై వెళ్తుండగా ఎదురుగా వచ్చిన ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వాజీద్‌కు తలకు, కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది ఆయనను ఎన్నం ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొనిదర్యాప్తు చేస్తున్నారు.

మాజీ మంత్రివర్యులు హరీష్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



కల్వకుర్తి అక్టోబర్ 23 తెలంగాణ పత్రిక

హైదరాబాదులో మాజీ మంత్రివర్యులు సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు నీ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు తెలంగాణ ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరత్ నాయక్ సింగల్ విండో చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి మాజీ ఎంపీపీ గోవర్ధన్ ఏఎంసి మాజీ చైర్మన్ విజయ్ గౌడ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షాహేద్ మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్ మాజీ సర్పంచులు కృష్ణారెడ్డి రమేష్ రెడ్డి సురేందర్ రెడ్డి మాజీ కౌన్సిలర్లు భోజిరెడ్డి తహేర్ ఆలీ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సుభాష్ గణేష్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

రాయికల్ మండల అక్టోబర్ 23(తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని వి. ఎస్ గార్డెన్ లో శుక్రవారం వివేకవర్ధిని హై స్కూల్ లో విద్యనభ్యసించి 2005- 2006 సంవత్సరం లో పదవతరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మే ళనం లో 20 సంవత్సరాల తరువాత కలుసుకున్నారు. ఈ సందర్భంగా గురువులకు పూలమాల, శాలువా మరియు మెమంటో లతో ఘనంగా సన్మానించారు. తరువాత సరదాగా ఆట పాటలతో గడుపుతూ పూర్వ జ్ఞాపకాలను నెమరువేసు కున్నారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థు లను ఉద్దేశించి వారి జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కైరం సత్యం, ఉపాధ్యాయులు రాజేశం, భోగ రాజేశం, భూమేశ్వర్, రాంగోపాల్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఇల్లేందుల శ్రీనివాస్ లతో పాటు పూర్వవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నాగార్జున లాడ్జి సెంటర్ నుంచి అనంతగిరి రోడ్డుకు విస్తరణ ఎప్పుడు

-పుండు ఒకచోట.. మందు మరోచోట!

-రద్దీ ప్రాంతాన్ని వదిలి పట్టణ శివారులో పనులు ప్రారంభం..

-నెలలు గడుస్తున్నా శిలాఫలకాలకే పరిమితమైన అభివృద్ధి పనులు..

-నేటికీ రోడ్డు విస్తరణ హద్దులపై స్పష్టత కరువు.. మార్కింగ్ చేయని అధికారులు!

సూర్యాపేట । అక్టోబర్ 23 । తెలంగాణ పత్రిక ।
జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళా నాయక్

కోదాడ: పట్టణంలో అత్యంత రద్దీగా ఉండే నాగార్జున లాడ్జి సెంటర్ నుంచి అనంతగిరి వైపు మసీదు వరకు రహదారి విస్తరణ పనులు ఎప్పుడు ప్రారంభిస్తారంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఏళ్ల తరబడి ట్రాఫిక్ సమస్యతో సతమతమవుతున్న ప్రజలకు ఉపశమనం కల్పించాల్సిన అధికారులు, సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాన్ని వదిలి పట్టణ శివారులో పనులు ప్రారంభించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కోదాడ పట్టణం అభివృద్ధి చెందిన నాటి నుంచి ఈ ప్రధాన రహదారిపై రద్దీ పెరుగుతూనే ఉంది. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలు ప్రారంభమయ్యే, ముగిసే సమయాల్లో విద్యార్థులు, పాదచారులు, వాహనాలతో రహదారి కిక్కిరిసిపోతోంది. రోడ్డు వెడల్పు సరిపోక తరచూ ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతుండటంతో స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుమారు రెండు దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ సమస్యకు పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

శిలాఫలకాలు వేశారు.. పనులేవీ?



స్థానిక ఎమ్మెల్యే చొరవతో నాగార్జున లాడ్జి సెంటర్ నుంచి అనంతగిరి వరకు రహదారి విస్తరణకు నిధులు మంజూరై, మంత్రుల చేతుల మీదుగా శంకుస్థాపన కూడా నిర్వహించారు. అయితే నెలలు గడుస్తున్నా అత్యంత రద్దీగా ఉండే ప్రాంతంలో పనులు ప్రారంభం కాకపోవడం ప్రజల్లో అసంతృప్తికి కారణమవుతోంది. ట్రాఫిక్ సమస్య అంతగా లేని పట్టణ శివారు ప్రాంతంలో పనులు ప్రారంభించడం అధికారుల పనితీరుపై ప్రశ్నలు రేకెత్తిస్తోంది. పుండు ఒకచోట ఉంటే మందు మరోచోట పూసినట్లుగా సమస్య తీవ్రంగా ఉన్న నాగార్జున లాడ్జి సెంటర్ నుంచి మసీదు వరకు రహదారి విస్తరణ చేపట్టకుండా, మరోచోట పనులు చేయడంలో ఆంతర్యమేమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ముందుగా నిత్యం ట్రాఫిక్ సమస్య ఎదురయ్యే ప్రాంతానికి ప్రాధాన్యం ఇచ్చి పనులు చేపడితే ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని అభిప్రాయపడుతున్నారు.

ప్రమాదాలు జరుగుతున్నా పట్టింపు లేదా?

ఇదే రహదారిపై ఇటీవల ప్రైవేట్ పాఠశాల బస్సు ఢీకొని ఓ మహిళ మృతి చెందిన ఘటన స్థానికుల్లో ఆందోళనను మరింత పెంచింది. ఇరుకైన రహదారి, అధిక వాహనాల రాకపోకల నేపథ్యంలో ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. రహదారి విస్తరణతో పాటు ట్రాఫిక్ నియంత్రణకు అధికారులు తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు.

విస్తరణ ఎంత మేరకు? మార్కింగ్ ఎక్కడ?

రహదారి విస్తరణకు సంబంధించి ఇప్పటివరకు తమకు ఎలాంటి నోటీసులు అందలేదని ఆ ప్రాంతంలోని భవన యజమానులు, స్థానికులు చెబుతున్నారు. రహదారిని ఎంత మేరకు విస్తరిస్తారనే విషయంపై అధికారులు స్పష్టత ఇవ్వకపోవడం, క్షేత్రస్థాయిలో హద్దులను మార్కింగ్ చేయకపోవడంతో స్థానికులు అయోమయానికి గురవుతున్నారు. కొత్తగా నిర్మాణాలు చేపట్టాలా వద్దా అనే విషయంలోనూ నిర్ణయం తీసుకోలేకపోతున్నామని వాపోతున్నారు.

ఇప్పటికైనా స్పందించాలి

రోడ్డు విస్తరణకు సంబంధించిన హద్దులను వెంటనే గుర్తించి స్పష్టమైన మార్కింగ్ చేయాలని, ప్రభావిత భవన యజమానులకు నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేయాలని స్థానికులు కోరుతున్నారు. శిలాఫలకాలకే పరిమితం కాకుండా, అత్యంత రద్దీగా ఉండే నాగార్జున లాడ్జి సెంటర్ నుంచి అనంతగిరి వైపు మసీదు వరకు విస్తరణ పనులను ప్రాధాన్యతతో చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల దైనందిన ప్రయాణాలకు ఇబ్బందిగా మారిన ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంలో అధికారులు ఇకనైనా చిత్తశుద్ధితో వ్యవహరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఏళ్లుగా ఎదురుచూస్తున్న రహదారి విస్తరణ ఎప్పుడు పూర్తవుతుంది? అధికారుల నుంచి స్పష్టమైన సమాధానం ఎప్పుడు వస్తుంది? అనేది ఇప్పుడు కోదాడ ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.

సబ్ రిజిస్టార్ కార్యాలయాల్లో లంచాల దందా!

-డాక్యుమెంట్ రైటర్ల ద్వారా వసూళ్లు.. సాయంత్రం కలెక్షన్ల లెక్కలంటూ ఆరోపణలు

-రిజిస్ట్రేషన్ల పేరుతో అక్రమ వసూళ్లపై ఏసీబీ నిఘా.. పలు చోట్ల దాడులు

-లంచం అడిగితే 1064కు ఫిర్యాదు చేయండి: తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్

సూర్యాపేట । అక్టోబర్ 23 । తెలంగాణ పత్రిక । జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళా నాయక్

సూర్యాపేట: తెలంగాణ రాష్ట్రంలోని పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అక్రమ వసూళ్లు జరుగుతున్నాయనే ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయి. డాక్యుమెంట్ రైటర్లు, మధ్యవర్తుల ద్వారా లంచాలు వసూలు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పారదర్శకత ఉండాల్సిన చోట అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దృష్టి సారించి, పలు ప్రాంతాల్లో తనిఖీలు, దాడులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. రిజిస్ట్రేషన్ సేవల కోసం కార్యాలయాలకు వచ్చే ప్రజలు, రైతులు, ఆస్తుల కొనుగోలుదారులు అనధికారికంగా డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. డాక్యుమెంట్ రైటర్ల ద్వారా నగదు వసూళ్లు, అనధికార లావాదేవీలపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

వరుస తనిఖీలు.. వెలుగులోకి అక్రమాలు

గత కొంతకాలంగా రాష్ట్రంలోని పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ తనిఖీలు, లంచం కేసులు వెలుగులోకి వస్తున్నాయి. హనుమకొండ, మంథని, వనస్థలిపురం, ఆదిలాబాద్, వేములవాడ రూరల్, మెట్పల్లి తదితర ప్రాంతాల్లో చోటుచేసుకున్న ఘటనలు రిజిస్ట్రేషన్ వ్యవస్థలో అవినీతి ఆరోపణల తీవ్రతను చర్చకు తెచ్చాయి. హనుమకొండ సబ్



రిజిస్ట్రార్ కార్యాలయంలో నిర్వహించిన తనిఖీల సందర్భంగా అనధికార డాక్యుమెంట్ రైటర్లు, లెక్కల్లో చూపని నగదు గుర్తించినట్లు వచ్చిన సమాచారం కలకలం రేపింది. అలాగే మంథని, వనస్థలిపురం, ఆదిలాబాద్ తదితర ప్రాంతాల్లో లంచం డిమాండ్ లేదా స్వీకరణకు సంబంధించిన కేసులు నమోదైనట్లు వార్తలు వెలువడ్డాయి. ఈ ఘటనలు రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనాన్ని మరింత పెంచాల్సిన అవసరాన్ని సూచిస్తున్నాయి.

లంచం తీసుకుంటే కఠిన చర్యలు

ప్రభుత్వ ఉద్యోగులు అధికారిక పనుల కోసం లంచం డిమాండ్ చేసినా, స్వీకరించినా అవినీతి నిరోధక చట్టం కింద క్రిమినల్ చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. నేరం రుజువైతే చట్టప్రకారం జైలు శిక్ష, జరిమానా విధించే అవకాశం ఉంది. అదేవిధంగా శాఖాపరమైన విచారణ ద్వారా సస్పెన్షన్, ఉద్యోగం నుంచి తొలగింపు వంటి చర్యలు కూడా తీసుకోవచ్చు. అక్రమ సంపాదనకు సంబంధించిన ఆధారాలు లభిస్తే ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు నమోదు చేసే అవకాశం ఉంటుంది. అయితే, కేసు నమోదు కావడం లేదా ఏసీబీకి పట్టుబడటం మాత్రమే నేరం రుజువైనట్లు కాదని, తుది నిర్ణయం న్యాయస్థాన పరిధిలో ఉంటుందని అధికారులు గుర్తుచేస్తున్నారు.

లంచం అడిగితే ఏసీబీకి ఫిర్యాదు చేయండి

రిజిస్ట్రేషన్ కోసం ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే బాధితులు ఏసీబీని సంప్రదించాలని తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నారగోని ప్రవీణ్ కుమార్ సూచించారు. ఫిర్యాదు చేసేటప్పుడు సంబంధిత కార్యాలయం వివరాలు, డాక్యుమెంట్ రైటర్ లేదా సంబంధిత వ్యక్తి వివరాలు, డిమాండ్ చేసిన మొత్తం, అందుబాటులో ఉన్న ఆధారాలను తెలియజేయాలని కోరారు.

ఫిర్యాదు చేయడానికి సంప్రదింపు వివరాలు:


- ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్: 1064
- వాట్సాప్: 9440446106
- అధికారిక వెబ్‌సైట్: https://acb.telangana.gov.in

లంచం ఇవ్వాల్సిన పరిస్థితి ఎదురైతే స్వయంగా డబ్బులు అందజేసి ప్రమాదంలో పడకుండా, ఏసీబీ అధికారుల సూచనల మేరకు వ్యవహరించాలని కోరారు. ఫిర్యాదుదారుల వివరాల గోప్యతకు సంబంధించి వర్తించే నిబంధనలు, విధానాలను ఏసీబీ అధికారుల ద్వారా తెలుసుకోవాలని సూచించారు.

రిజిస్ట్రేషన్ వ్యవస్థలో పారదర్శకతకు చర్యలు తీసుకోవాలి


ప్రభుత్వం నిర్ణయించిన రుసుముల వివరాలను కార్యాలయాల్లో స్పష్టంగా ప్రదర్శించాలని, ప్రతి లావాదేవీకి అధికారిక రసీదు ఇవ్వాలని, మధ్యవర్తుల ప్రమేయాన్ని నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు. రిజిస్ట్రేషన్ సేవలు సామాన్యులకు ఇబ్బందులు లేకుండా అందేలా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు పర్యవేక్షణ పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అవినీతి రహిత రిజిస్ట్రేషన్ వ్యవస్థ కోసం అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నారగోని ప్రవీణ్ కుమార్ కోరారు. సంప్రదించవలసిన వ్యక్తి: నారగోని ప్రవీణ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ ఫోన్: 98490 40195

వర్ధన్నపేట ఎ.సి.పి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



-అమరుల త్యాగాలను స్మరించుకున్నారు

పాలకుర్తి అక్టోబర్ 23(తెలంగాణ పత్రిక):



పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ జనగామ జిల్లా పాలకుర్తిలో రక్తదాన శిబిరం ఘనంగా జరిగింది. సమాజ రక్షణ కోసం ప్రాణాలర్పించిన అమర జవాన్ల సేవలను గుర్తుచేసు కుంటూ పలువురు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని బస్వారత్ గార్డెన్‌లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారీ రక్తదాన శిబిరం నిర్వహించారు. వర్ధన్నపేట ఏసీపీ అంబటి నరసయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి డిసిపి రాజమహేంద్ర నాయక్ ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. సమాజ హితం కోసం ప్రాణాలర్పించిన అమరుల బాటలోనే నడుస్తూ, ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని ఆదుకునేందుకు రక్తదానం చేయడం ఎంతో గొప్ప విషయమని అధికారులు ఈ సందర్భంగా కొనియాడారు. పోలీసు సిబ్బందితో పాటు స్థానిక యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి రక్తదానం చేశారు. ఈ సేవా కార్యక్రమంలో పాలకుర్తి సీఐ భరత్ సుమన్, పాలకుర్తి, దేవరుప్పుల ఎస్సైలు సృజన్ కుమార్, చింత రాజు, తిరుమలగిరి ఎంఆర్వో హరిప్రసాద్, పాలకుర్తి సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అమరవీరుల స్మరణార్థం రక్తదానం చేసిన ప్రతి ఒక్కరినీ అధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

తిరుపతి- షిరిడికి ప్రత్యేక రైలు ఏర్పాటు చేయండి







-రద్దు చేసిన కొల్హాపూర్, కాజీపేట, డోర్నకల్, రైళ్లను తిరిగి తక్షణమే నడిపించాలి.
-ఎంపీ రఘురాం రెడ్డి కృషితో మంజూరైన రైల్వే స్టేషన్ సెంటర్ టు గొల్లగూడెం రోడ్ వెడల్పుకు తక్షణమే స్థలాన్ని కేటాయించాలి.
-కొత్తగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి.
-డిఆర్ఎం గోపాలకృష్ణకు విన్నవించిన సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డి
-చాంబర్ ఆఫ్ కామర్స్ నేతలు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 23

కొత్తగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులతో పాటు వచ్చే ఏడాది జూన్ జూలై మాసాలలో జరిగే గోదావరి పుష్కరాల ఏర్పాట్ల పనులను పర్యవేక్షించడానికి కొత్త గూడెం రైల్వే స్టేషన్ కు ప్రత్యేక రైలులో కొత్తగూడెం పర్యటనకు వచ్చిన సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రా బాద్ డివిజన్ జనరల్ మేనేజర్ గోపాలకృష్ణన్ కు పూల బొకే శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికిన డి. ఆర్ యు సి.సి మెంబర్ వై.శ్రీనివాస్ రెడ్డి కొత్తగూడెం చాంబర్ ఆఫ్ కామర్స్ పుర ప్రముఖులు ఈ సందర్భంగా డిఆర్ఎం గోపాలకృష్ణకు శ్రీనివాస్ రెడ్డి చాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు వివిధ సమ స్యలతో కూడిన వినతిపత్రాలను అందించారు. శ్రీని వాస్ రెడ్డి సమస్యలను వివరిస్తూ టెంపుల్ టు టెం పుల్ టూర్ లో భాగంగా తిరుపతికి షిరిడికి ప్రత్యేక రైలు నడిపిస్తామని గతంలో హామీ ఇచ్చారని ఆ హామీని తక్షణమే నిలబెట్టుకోవాలని తక్షణమే తిరుప తికి షిరిడి కి ప్రత్యేక రైలు నడపాలని కోరారు. కొత్తగూడెం రైల్వే అభివృద్ధి పనులు తక్షణమే యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి గోదావరి పుష్కరాల నాటికి ప్రజలకు భక్తులకుఅన్ని రకాల సౌకర్యాలు కల్పించా లని గతంలో రద్దు చేసిన కొలహపూర్ కాజీపేట డోర్నకల్ రైళ్ళను తిరిగి నడిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా కొత్తగూడెం ప్రాంత ప్రజలకు ట్రాఫిక్ సమస్యగా మారిన రైల్వే స్టేషన్ సెంటర్ నుండి గొల్లగూడెం వరకు రోడ్డు వెడల్పు విస్తరణ సమస్యను గౌరవ పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి ఇండియన్ రైల్వే అధికారుల దృష్టికి సౌత్ సెంట్రల్ రైల్వే జిఎం దృష్టికి తీసుకువెళ్లి ఇక్కడిచ్చే స్థలానికి బదులుగా ఖమ్మంలో రైల్వే స్టేషన్ కు ప్రభుత్వ భూమిని కేటాయించడం జరిగిందని బదులుగాకొత్తగూడెంకు మంజూరైన స్థలానికి తక్ష ణమే హద్దులు ఏర్పాటు చేసి రోడ్డు నిర్మాణానికి సహ కరించాలని విన్నవించారు. స్పందించిన రైల్వే డి ఆర్ ఎం గోపాలకృష్ణ మాట్లాడుతూ తప్పనిసరిగా కొత్తగూ డెం రైల్వే స్టేషన్ అభివృద్ధితో పాటుగా రద్దు చేసిన రైళ్లతోపాటు తిరుపతి కి షిరిడికి ప్రత్యేక రైలు ఏర్పా టు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రైల్వే అధి కారులతో కలిసి కొత్తగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పర్యవేక్షించి త్వరగా పనులు పూర్తి చేయా లని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ కొత్తగూడెం అధ్యక్షులు కొదుమూరి శ్రీనివా సరావు, నాయకులు లక్ష్మణ్ అగర్వాల్, సత్యనా రాయణ అగ్రవాల్, అనూప్ ఖండేల్వాల్, వందనపు రాము, బిచ్చు అగ్రవాల్, గోపాల్ పంచార్య, సలి దండి రవి, వందనపు సూర్య ప్రకాష్ రావు , రామ్ కుమార్, బండారి నాగేశ్వరరావు., చిట్టి మల్ల చంద్ర శేఖరా చారి కొత్తగూడెంరైల్వే ఏరియాఏవో. కులకర్ణి సుభాష్, ఏరియా ఇన్స్పెక్టర్ పాషా, రైల్వేసీఐ కృష్ణ,ఎస్సై నాగార్జున రెడ్డి, మేనేజర్ విశ్వనాథ్ రైల్వే, రైల్వే ట్రాఫిక్ మాజీ ఇన్స్పెక్టర్ ఆర్. చలం, రైల్వే అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముధోల్‌లో కుక్కల బెడదతో ప్రజలు బెంబేలు





ముధోల్:23అక్టోబర్(తెలంగాణ పత్రిక)

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో వీధి కుక్కల బెడదతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. వీధుల్లో కు క్కలు గుంపులు గుంపులుగా సంచ రించడంతో ప్రజలు భయభ్రాం తులకు గురవుతున్నారు. నయాబాది కాలనీలో ఇటీవల పిచ్చి కుక్కల దాడిలో ముగ్గురిపై దాడి చేశాయి.ఒ కరికి తీవ్ర గాయాలపాలై ఆస్పత్రి పాలయ్యారు. ముఖ్యంగా ప్రధాన రహదారుల్లో ప్రజలు నడవాలన్నా, పిల్లలు పాఠశాలలకు వెళ్లాలన్నా వీధి కుక్కల విషయంలో అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు రోడ్లపై తిరగాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది.ప్రజల భద్రతకు బాధ్యత వహించాల్సిన అధికారులు ఏం చేస్తున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వీధి కుక్కల బెడద తీవ్రతను గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన అధికారులు, ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చిన తర్వాతే స్పందిస్తారా. ప్రమాదాలు జరిగిన తర్వాత మేల్కొంటే ప్రయోజనం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ముధోల్‌లో వీధి కుక్కల సమస్యపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, చట్టబద్ధమైన నియంత్రణ చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



ముధోల్:23అక్టోబర్(తెలంగాణ పత్రిక)

ముధోల్ మండలంలోని ఎడ్ బిడ్ గ్రామానికి చెందిన పలువురు బాధితులను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ భోస్లే నారాయణ రావు పటేల్ పరామర్శించారు. శుక్రవారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బెజ్జంకి విట్టల్ రెడ్డి, లింగంపల్లి రుక్మవ్వలు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందారు. దీంతో ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భోస్లే నారాయణ రావు పటేల్ ఇద్దరిని వేరువేరుగా కలిసి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. శంకర్ చంద్ర, అష్ట సర్పంచ్ రావుల శ్రీనివాస్, నాయకులు చంద్రకాంత్ యాదవ్, దేవిదాస్, ప్రేమ్ నాథ్ రెడ్డి, ముత్యం రెడ్డి, అజీజ్, రావుల గంగారెడ్డి, జమీల్, నల్లోల్ల విట్టల్ రెడ్డి, మిన్ను, కృష్ణారెడ్డి, నర్సారెడ్డి తోపాటు తదితరులున్నారు.ం

వేగంగా కోదాడ నూతన కోర్టు నిర్మాణ పనులు

-రూ.27 కోట్లతో నాలుగు అంతస్తుల్లో కోర్టు సముదాయం నిర్మాణం
-వచ్చే సంక్రాంతి నాటికి ప్రారంభించేలా అధికారుల చర్యలు
-ఒకే ప్రాంగణంలోకి ఐదు కోర్టులు..
న్యాయవాదులు, కక్షిదారులకు తప్పనున్న ఇబ్బందులు

సూర్యాపేట । అక్టోబర్ 23 । తెలంగాణ పత్రిక । జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళా నాయక్

కోదాడ: పట్టణంలో నూతన కోర్టు సముదాయం నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. సుమారు రూ.27 కోట్ల వ్యయంతో నాలుగు అంతస్తుల్లో నిర్మిస్తున్న ఈ భవనాన్ని వచ్చే సంక్రాంతి నాటికి ప్రారంభించేలా అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఆధునిక వసతులతో కోర్టు సముదాయం అందుబాటులోకి వస్తే న్యాయవాదులు, కక్షిదారులకు ఎంతో సౌకర్యంగా ఉండనుంది.

ఒకే ప్రాంగణంలో ఐదు కోర్టులు



ప్రస్తుతం వేర్వేరు ప్రాంతాల్లో కొనసాగుతున్న ఐదు కోర్టులను ఒకే ప్రాంగణంలోకి తీసుకురావాలనే లక్ష్యంతో నూతన భవన నిర్మాణం చేపట్టారు. అన్ని కోర్టులు ఒకేచోట అందుబాటులోకి వస్తే కేసుల విచారణ కోసం వచ్చే కక్షిదారులు, న్యాయవాదులు వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గనుంది. సమయం ఆదా కావడంతో పాటు న్యాయపరమైన పనులు మరింత సులభతరం కానున్నాయి.

ఆధునిక వసతులతో నూతన భవనం

నాలుగు అంతస్తుల్లో నిర్మిస్తున్న ఈ కోర్టు సము దాయంలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించనున్నారు. నిర్మాణ పనులు పూర్తయి భవనం అందుబాటులోకి వస్తే న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది, కక్షిదారులకు మెరుగైన వసతులు లభించ నున్నాయి. కోదాడ ప్రాంతంలో న్యాయసేవల నిర్వహ ణకు ఈ భవనం కీలకంగా మారనుంది.

సంక్రాంతి నాటికి ప్రారంభమయ్యేనా?

నిర్మాణ పనులు ప్రస్తుతం ముమ్మరంగా సాగుతుం డటంతో వచ్చే సంక్రాంతి నాటికి కోర్టు సముదా యాన్ని ప్రారంభించాలనే లక్ష్యంతో అధికారులు ముందుకు సాగుతున్నారు. పనులు నిర్ణీత గడువులో పూర్తయితే కోదాడతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు న్యాయసేవలు మరింత చేరువ కానున్నాయి. ఏళ్లుగా ఎదురుచూస్తున్న నూతన కోర్టు సముదాయం అందుబాటులోకి వస్తే న్యాయవాదులు, కక్షిదారుల ఇబ్బందులు తగ్గడంతో పాటు కోదాడ పట్టణ అభివృద్ధికి మరో మైలురాయిగా నిలవనుంది.

పట్టభద్రులకు ఉచిత ఓటరు నమోదు సహాయ కేంద్రం ప్రారంభం

-అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలి
-మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రంగు మురళి గౌడ్



పెద్దవంగర అక్టోబర్ 23: (తెలంగాణ పత్రిక)

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు--2027 నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులకు ఓటరు నమోదు ప్రక్రియలో సహాయ సహకారాలు అందించేందుకు పెద్దవంగర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉచిత ఓటరు నమోదు సహాయ కేంద్రాన్ని ప్రారంభించారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రంగు మురళి గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. పట్టభద్రులకు ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించడంతో పాటు, దరఖాస్తు సమయంలో అవసరమైన సహాయం అందించేందుకు ఉచిత హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అర్హులైన పట్టభద్రులు అవసరమైన వివరాలు, ధ్రువపత్రాలతో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి అర్హుడికి ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించి, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని రంగు మురళి గౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, జిల్లా కార్యదర్శి దంతాలపల్లి రవి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వెయ్యేళ్ల నాటి శివాలయానికి పునర్వైభవం



-నవంబరు 20వ తేదీన పునర్నిర్మాణ పనులకు శ్రీకారం
-భక్తులు, దాతలు సహకరించాలి:
-ఆలయ చైర్మన్ జనమంచి సీతారామ శర్మ ద్వివేది

నంగునూరు, అక్టోబరు 23(తెలంగాణ పత్రిక):

చాళుక్యుల కాలం నాటి వెయ్యేళ్ల చరిత్ర కలిగిన పురాతన శివాలయానికి పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు పునర్నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. కాల గమనంలో శిథిలావస్థకు చేరిన ఈ చారిత్రక ఆలయాన్ని పునరుద్ధరించి భావితరాలకు ఆధ్యాత్మిక వారసత్వంగా అందించాలనే లక్ష్యంతో నవంబరు 20వ తేదీన ఉదయం 9.30 గంటలకు పనులకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ నేపథ్యంలో ఆలయ పునర్నిర్మాణానికి భక్తులు, దాతలు ఉదారంగా సహకరించాలని ఆలయ చైర్మన్ జన మంచి సీతారామ శర్మ ద్వివేది పిలుపునిచ్చారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకులలోని సుమారు వెయ్యేళ్ల చరిత్ర కలిగిన శివాలయం శిథిలావస్థకు చేరడంతో దాని పునర్నిర్మాణానికి



ఆలయ నిర్వాహకులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా నవంబరు 20న ఉదయం 9.30 గంటలకు పునర్నిర్మాణ పనులను ప్రారంభిస్తామని ఆలయ చైర్మన్ జనమంచి సీతారామ శర్మ ద్వివేది తెలిపారు.

చారిత్రక ఆలయానికి పునరుజ్జీవం

చాళుక్యుల కాలంలో నిర్మించిన ఈ శివాలయం పురా తన చరిత్రకు, ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోంది. ఎన్నో ఏళ్లుగా భక్తుల పూజలందుకున్న ఈ ఆలయం కాలక్రమేణా శిథిలావస్థకు చేరుకుంది. ఆలయ ప్రాశస్త్యాన్ని కాపాడటంతో పాటు భవిష్యత్తు తరాలకు ఈ చారిత్రక వారసత్వాన్ని అందించాలనే సంకల్పంతో పునర్నిర్మాణ కార్యక్రమాన్ని చేపడుతు న్నారు. ఆలయాన్ని పూర్వ వైభవంతో తీర్చిదిద్ది భక్తులకు మెరుగైన ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించ డమే లక్ష్యంగా పనులు చేపట్టనున్నారు.

శృంగేరి జగద్గురువుల సూచనతో తొలి అడుగు

శృంగేరి జగద్గురువుల సూచన మేరకు 2023లో ఆలయ పునరుద్ధరణకు సంబంధించి పలు ఆధ్యాత్మిక



కార్యక్రమాలు నిర్వహి ంచారు. ఇందులో భా గంగా శత చండి యా గం, స్థలశుద్ధి కార్యక్ర మాలను చేపట్టారు. అ నంతరం బాలాలయా న్ని నిర్మించి, శివుడిని పునఃప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమాలతో ఆ లయ పునరుద్ధరణకు పునాది పడింది. ప్రసు తం ప్రధాన ఆలయ పునర్నిర్మాణ పనులను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

భక్తులు, దాతలు ముందుకు రావాలి

వెయ్యేళ్ల చరిత్ర కలిగిన శివాలయాన్ని పునర్నిర్మించి ఆధ్యాత్మిక వైభవాన్ని పునరుద్ధరించేందుకు భక్తులు, శివభక్తులు, దాతలు తమవంతు సహకారం అందించాలని ఆలయ చైర్మన్ జనమంచి సీతారామ శర్మ ద్వివేది కోరారు. ధార్మిక కార్యక్రమాలకు సహకరి ంచే దాతల భాగస్వామ్యంతో ఆలయ నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లవచ్చని పేర్కొన్నారు. చారిత్రక ఆలయ పరిరక్షణను సామూహిక బాధ్యతగా పునర్ని ర్మాణానికి భక్తుల సహకారం ఎంతో అవసరమని ఆలయ చైర్మన్ జనమంచి సీతారామ శర్మ ద్వివేది తెలిపారు.

బాధిత కుటుంబాలకు సర్పంచ్ పారిజాత సురేష్ పరామర్శ



పెద్దవంగర అక్టోబర్ 23: తెలంగాణ పత్రిక



మండలంలోని పెద్దవంగర గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీకి చెందిన చిలుక ఎల్లమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ ముద్దసాని పారిజాత సురేష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా ఈదురు రేణుక పదవరోజు కార్యక్రమంలో పాల్గొని ఆర్థిక సహాయం అందించి కుటుంబ సభ్యులకు అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రంగు మురళి గౌడ్, కనుకుంట్ల నరేష్, మైపాల్, యాకరాజు, చెరుకు యాకన్న, చిలుక సంపత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు జన్మదిన శుభాకాంక్షలు

-క్యాంపు కార్యాలయంలో కలిసిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 23:

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ శాసనసభాపక్ష విప్ కేపీ వివేకానంద్‌కు నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, సంక్షేమ సంఘాల సభ్యులు, అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపి, పలు ప్రజా సమస్యలు, వినతులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో గర్భిణికి విజయవంతంగా శస్త్రచికిత్స ద్వారా ప్రసవం

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక)



పెద్దపల్లి జిల్లా జూలపల్లి గ్రామానికి చెందిన 30 సంవత్సరాల గర్భిణి కి శుక్రవారం జిల్లా ఆసుపత్రి, పెద్దపల్లికి చికిత్స నిమిత్తం వచ్చారు. వైద్య పరీక్షలు నిర్వహించి స్కానింగ్ చేయగా, గర్భంలో ఉమ్మనీరు చాలా తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. గర్భస్థ శిశువు మలం విడుదల చేసినట్లు గుర్తించారు. సదరు మహిళ గత నాలుగు నెలలుగా అధిక రక్తపోటుతో బాధపడుతుండటంతో పాటు, గర్భాశయంలో సుమారు 10 సెంటీమీటర్ల పరిమాణంలో ఫైబ్రాయిడ్ కూడా ఉన్నట్లు వైద్యులు గుర్తించారుఈ క్లిష్టమైన పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ నేతృత్వంలో జాగ్రత్తగా శస్త్రచికిత్స నిర్వహించి విజయవంతంగా ప్రసవంచేశారు . ప్రస్తుతం తల్లి శిశువు క్షేమంగాఉన్నారని వారి వైద్య బృందం తెలిపారు ఈ లాంటి క్లిష్ట పరిస్థితుల్లో సమర్థవంతంగా వైద్య సేవలు అందించి తల్లి, శిశువు క్షేమానికి కృషి చేసిన గైనకాలజిస్ట్ డాక్టర్ రవళిక, అనస్థీషియా వైద్యురాలు డాక్టర్ కృష్ణవేణి, నర్సింగ్ సిబ్బంది ఆపరేషన్ థియేటర్ సిబ్బందిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ అభినందించారు.ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ మాట్లాడుతూ, జిల్లా ఆసుపత్రి పెద్దపల్లిలో లాపరోస్కోపిక్ సర్జరీలు, లేజర్ చికిత్సలు, ఫిస్టులా చికిత్సలు, యూరాలజీ శస్త్రచికిత్సలు, ఆర్థ్రోస్కోపీ, కేటరాక్ట్ సర్జరీ మరియు ఇంటర్వెన్షనల్ రేడియాలజీ వంటి అధునాతన వైద్య సేవలు ప్రజలకు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు.పెద్దపల్లి జిల్లా ప్రజలు ఈ అధునాతన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని, ఖరీదైన వైద్య చికిత్సల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా జిల్లా ఆసుపత్రి, పెద్దపల్లిలోనే నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా పొందాలని డా. కె. శ్రీధర్ కోరారు.

ఎన్నికల సంఘాన్ని సంస్కరించాలి.. ఎస్ఐఆర్‌ను రద్దు చేయాలి

-దమ్మపేటలో ప్రజాసంఘాల ప్రదర్శన
-ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను పదవి నుంచి తొలగించాలని నాయకుల డిమాండ్

తెలంగాణ పత్రిక దమ్మపేట అక్టోబర్ 23



దమ్మపేట: ఎన్నికల సంఘం స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించకుండా ఎన్నికల వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను బాధ్యతల నుంచి తొలగించాలని, ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని రద్దు చేయాలని సీఐటీయూ, ఏఐకేఎస్, టీయూసీఐ నాయకులు పిట్టల అర్జున్, దొడ్డ లక్ష్మీనారాయణ, పండూరి వీరబాబు డిమాండ్ చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను వెంటనే పదవి నుంచి తొలగించాలని కోరుతూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దమ్మపేట కేంద్రంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా సవరణ పేరుతో ఎన్నికల సంఘం అనేక మార్పులు చేపట్టి కోట్లాది ఓట్లను తొలగించిందని ఆరోపించారు. ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో మతం ఆధారంగా ఓట్ల తొలగింపునకు పాల్పడుతున్నారని నాయకులు ఆరోపించారు. ప్రతి పౌరుడికి ఓటు హక్కును కాపాడాల్సిన ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఐక్య ఉద్యమాలు అవసరం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రజాసంఘాలు, మేధావులు ఐక్యంగా ఉద్యమాలను కొనసాగించాలని నాయకులు పిలుపునిచ్చారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తక్షణమే పదవి నుంచి తొలగించాలని, ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని రద్దు చేయాలని, ఎన్నికల సంఘంలో సమూల సంస్కరణలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు మోరంపూడి శ్రీనివాసరావు, సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రథు, కొప్పుల శ్రీను, కౌలూరి రామకృష్ణ, బాబురావు, పద్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న రైస్ మిల్లర్లు

-కుమ్మక్కై బయటి వ్యాపారులను రానివ్వని రైస్ మిల్లర్లు
-క్వింటాలుకు రూ.3500 నుండి 2500 కు ధర దించేశారు
-అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి
-బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గడ్డమీది ప్రసాద్ రెడ్డి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 23



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని బాయిల్డ్ రైస్ మిల్లర్లు కుమ్మక్కై బయటి వ్యాపారులను రానివ్వకుండా వడ్ల ధరలను తగ్గించి రైతులను మోసం చేస్తున్నారని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గడ్డమీద ప్రసాద్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు పత్రికా ప్రకటన ద్వారా ఆయన తెలియజేస్తూ రెండు రోజుల క్రితం సన్న వడ్లకు క్వింటాలకు రూ. 3300 నుండి రూ. 3500 ఉన్న ధరను ప్రస్తుతం రూ. 2500 నుండి రూ. 2700కు స్థానిక రైస్ మిల్లర్లు కుమ్మక్కై తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితం వడ్లు కొంటామని రైస్ మిల్లర్లు చెప్పడంతో రైతులు వరి కోశారని కోసిన తర్వాత రేట్లు తగ్గిపోతాయా అని ప్రశ్నించారు ఈసారి ధరలు ఆశించిన స్థాయిలో ఉండడంతో రైతులకు మంచి లాభాలు వస్తాయని అనుకుంటే ఇంతలో రైస్ మిల్లర్లు కుమ్మక్కై రైతులను దగా చేస్తున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం వడ్లకు రేటు పెరగడంతో గత సీజన్లో రూ. 2200 రైస్ మిల్లర్లు కొన్న వడ్లకు ప్రస్తుతం బియ్యం తీసి రూ. 8వేలకు క్వింటాలు బియ్యం అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. కొత్త వడ్లు రైస్ మిల్లులకు చేరకముందే బియ్యం ధరలు ఎలా పెంచుతారని ప్రశ్నించారు. రైతులకు ధర ఎక్కువ వస్తే ఓర్చుకోని రైస్ మిల్లర్లు గతసారి తక్కువ ధరకు కొన్న వడ్లకు బియ్యం తీసి రూ. 8 వేల నుండి రూ. 10 వేల రూపాయలకు క్వింటాలు బియ్యం ఎలా అమ్ముతారని దీని ద్వారా రైస్ మిల్లర్లకు కోట్ల రూపాయల లాభం వస్తుంది అని అన్నారు రైస్ మిల్లర్లు రైతులకు మాత్రం ధర ఎక్కువ వస్తే తగ్గించేందుకు కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను మోసం చేస్తున్న రైస్ మిల్లర్లపై అధికారులు, జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలని రైతులకు నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని ప్రసాద్ రెడ్డి కోరారు

ధాన్యం ఆరబోసుకునేందుకు మార్కెట్ యార్డు గేట్లు తెరవాలి

-రెండు రోజుల్లో తాళం తీయకపోతే మార్కెట్ కమిటీ కార్యాలయాన్ని ముట్టడిస్తాం
-బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతిరెడ్డి హెచ్చరిక

నంగునూరు, అక్టోబరు 23(తెలంగాణ పత్రిక):



సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం సిద్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ యార్డు గేటుకు వేసిన తాళాన్ని వెంటనే తీసి రైతులు ధాన్యాన్ని ఆరబోసుకునేలా చర్యలు తీసుకోవాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. రెండు రోజుల్లోగా గేటు తాళం తీసి ధాన్యాన్ని ఆరబోసుకునే అవకాశం కల్పించకపోతే రైతులతో కలిసి మార్కెట్ కమిటీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. వానాకాలం వరి కోతలు ప్రారంభమైన నేపథ్యంలో రైతులు పంట నూర్పిడి చేసిన ధాన్యాన్ని ఆరబోసుకుని విక్రయించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామాల్లో సరైన కల్లాలు లేకపోవడంతో గత కొంతకాలంగా రైతులు సిద్ధన్న పేటలోని నంగునూరు వ్యవసాయ మార్కెట్ యార్డుకు ధాన్యాన్ని తీసుకొచ్చి ఆరబోసుకుం టున్నారు. యార్డులో స్థలం లభించని సందర్భాల్లో రహదారులపైనే ధాన్యాన్ని ఆరబోసుకోవాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈసారి ధాన్యాన్ని ముందుగా ఆరబోసుకుని, ఆ తర్వాతే మార్కెట్ యార్డుకు తీసుకురావాలని అధికారులు సూచిస్తూ యార్డు గేటుకు తాళం వేసి ఉంచడం రైతులకు మరింత ఇబ్బందిగా మారిందని తిరుపతిరెడ్డి అన్నారు. గ్రామాల్లో ధాన్యం ఆరబోసుకునేందుకు తగిన స్థలాలు లేకపోవడంతో రైతులు మార్కెట్ యార్డు పై ఆధార పడుతున్నారని తెలిపారు. యార్డులోకి అనుమతించక పోతే ధాన్యాన్ని ఎక్కడ ఆర బోసుకోవాలని ప్రశ్నించారు. శుక్రవారం బీజేపీ సీనియర్ నాయకుడు అన్న రాజయ్య, సిద్ధన్నపేట గ్రామ బూత్ కమిటీ అధ్యక్షుడు బొల్లు అజయ్‌తో కలిసి తిరుపతిరెడ్డి మార్కెట్ యార్డు వద్ద పరిస్థితిని పరిశీలించారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచు కుని అధికారులు వెంటనే స్పందించాలని కోరారు. ధాన్యం తడిసి పోకుండా, నాణ్యత దెబ్బతినకుండా ఆర బోసుకునే సౌకర్యం కల్పించడం మార్కెట్ కమిటీ బాధ్యత అని పేర్కొన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించుకునే సమయంలోనే వారికి సహకారం అందించాల్సిన అధికారులు, గేటుకు తాళం వేసి ఇబ్బందులకు గురి చేయడం సరికాదని అన్న రాజయ్య అన్నారు. యార్డులో అందుబాటులో ఉన్న స్థలాన్ని సక్రమంగా వినియోగించి రైతులకు ధాన్యం ఆర బోసుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించక పోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని బొల్లు అజయ్ హెచ్చరించారు.

వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం





-అమర పోలీసు వీరుల త్యాగాలు అందరికీ స్ఫూర్తిదాయకం
-వేములవాడ రూరల్ ఎస్ ఐ ప్రశాంత్ రెడ్డి

వేములవాడ రూరల్, అక్టోబర్, 23, తెలంగాణ పత్రిక.

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమాల్లో భాగంగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించినట్లు రూరల్ ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి తెలిపారు.చెక్కపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులకు పోలీసు చట్టాల గురించి, సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాలు, ఫింగర్ ప్రింట్ డివైస్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనల గురించి మరియు సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ..పోలీస్ అమరవీరుల త్యాగాల గురించి విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని సూచించారు. సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, అత్యవసర సమయంలో డయల్ 112 కు, సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేయాలని అవగాహన కల్పించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ మండల విద్యాధికారి కిషన్, ఉపాధ్యాయులు, వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఏఎస్ఐ రవీందర్ రెడ్డి,హెడ్ కానిస్టేబుల్ బాపు రెడ్డి, రిసెప్షన్ కానిస్టేబుల్ రేఖా, సైబర్ క్రైమ్ కానిస్టేబుల్ రాజశేఖర్, మనోహర్, దేవరాజు, అసిస్టెంట్ రైటర్ లహరి ప్రియా తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ రుణాలు వ్యాపారాభివృద్ధికి వినియోగించాలి



-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-సంస్థాగత రుణాలపై వస్త్ర పరిశ్రమ యజమానులు, ఆసాములు, కార్మికులకు అవగాహన

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ -23, తెలంగాణ పత్రిక.

బ్యాంక్ రుణాలు వ్యాపారాభివృద్ధికి వినియోగించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఈ సంవాద్ పేరిట సిరిసిల్ల పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంఎస్ఎంఈ సంవాద్ కార్యక్రమం ద్వారా చేనేత, పవర్‌లూమ్ రంగాలకు చెందిన యజమానులు, ఆసాములు, కార్మికులకు సంస్థాగత రుణాలపై అవగాహన కల్పించడం, బ్యాంకింగ్ సేవలను వినియోగించుకునేలా ప్రోత్సహించడం, ఉత్పత్తులకు విలువ ఆధారిత ప్రక్రియలను



జోడించడం ద్వారా ఆదాయం, ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవడానికి మార్గనిర్దేశం.ఆర్బీఐ ఎల్డీఓ శ్రీ చేతన్ సంస్థాగత రుణాల ప్రాధాన్యత, బ్యాంకుల ద్వారా లభించే రుణ సదుపాయాలు, ఆర్థిక క్రమశిక్షణ, రుణాల సక్రమ వినియోగంపై అవగాహన కల్పించారు. వీవర్లు వివిధ మార్గాల్లో రుణాలు తీసుకోవడం వల్ల ఎదురవుతున్న ఆర్థిక సమస్యలను వివరించి, అనధికారిక రుణాలపై ఆధారపడకుండా బ్యాంకులను సంప్రదించి, తమ అవసరాలకు అనుగుణంగా తగిన రుణ సదుపాయాలను పొందాలని సూచించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ యజమానులు, ఆసాములు, కార్మికులు బ్యాంకుల ద్వారా సంస్థాగత రుణాలు పొందుతూ, వాటిని తమ వ్యాపారాభివృద్ధికి సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఆర్థికంగా ఎదిగి మిగతా వారికి ఆదర్శంగా నిలవాలని ఆకాక్షించారు. చేనేత పవర్‌లూమ్‌ల



ద్వారా ఉత్పత్తి చేస్తున్న వస్త్రాలకు మార్కెట్ అవసరాలకు అనుగుణంగా మరింత నాణ్యమైన, ఆకర్షణీయమైన ఉత్పత్తులను తయారు చేయాలని సూచించారు. దీంతో ఉత్పత్తులకు మెరుగైన మార్కెట్ అవకాశాలు కల్పించడంతో పాటు, వీవర్లు, యూనిట్ యజమానులు అధిక ఆదాయం పొందేందుకు, ఉపాధి అవకాశాలను పెంపొందించుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మార్కెట్ తో పోటీ పడాలని, ప్రభుత్వ ఆర్డర్లతో ప్రైవేట్ ఆర్డర్లు తయారు చేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. చేనేత వస్త్రాల తయారీ వైపు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ప్రతినిధులు మార్పు చెందాలని, సిరిసిల్ల ఖ్యాతిని మరింత చాటాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎల్డీఓ చేతన్, నాబార్డ్ డీ డీ ఎం దిలీప్ చంద్ర, ఎల్ డీ ఎం రాజీవ్ కుమార్, ఇండస్ట్రీస్‌శీ జీఎం హనుమంతు, హ్యాండ్ లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ ఏడీ సంతోష్ కుమార్, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, చేనేత, పవర్‌లూమ్ యూనిట్ యజమానులు, వీవర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్య అందించడమే లక్ష్యం

--రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
-మల్లారం గ్రామంలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్
వేములవాడ రూరల్, అక్టోబర్, 23, తెలంగాణ పత్రిక.

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొస్తూ, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు.శుక్రవారం వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామంలో గ్రామంలో నిర్వహించిన సేవా సంకల్ప అభియాన్ డిజిటల్ ఎడ్యుకేషన్ ఉ ఏఐ ఎంపవర్‌మెంట్ ఇనిషియేటివ్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాల్లో కంప్యూటర్ ల్యాబ్‌ను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ.గ్రామీణ ప్రాంత విద్యార్థులకు డిజిటల్ విద్యను చేరువ చేయడం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) నైపుణ్యాలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం అన్నారు.. ఈ చొరవ విద్యార్థులకు నూతన అవకాశాలను అందించి, భవిష్యత్తుకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు దోహదపడుతుందన్నారు..ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో నూతన సిలబస్, మెరుగైన విద్యా ప్రమాణాలను ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఆది శ్రీనివాస్ తెలిపారు.గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు అందించే డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలను 200 శాతం



పెంచడం ద్వారా విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యం కల్పిస్తోందని చెప్పారు. విద్యతో పాటు నాణ్యమైన పోషకాహారం అందించాలనే ఆలోచన గతంలో ఆశించిన స్థాయిలో అమలు కాలేదని, ప్రస్తుత ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ తరహాలో తెలంగాణలోనూ నాణ్యమైన విద్యను అందించే పాఠశాలలు ఉండాలనే ఉద్దేశంతో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వేములవాడ నియోజకవర్గానికి కొండ్రాపోలులో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను తీసుకువచ్చామని, సుమారు 1,500 మంది విద్యార్థులకు విద్యనందించేలా అవకాశం కల్పించామని వివరించారు.ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఆరుట్లలో ఏర్పాటు చేసిన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సందర్శించిన సందర్భంలో తల్లిదండ్రులు వెల్లడించిన అనుభవాలను వారు గుర్తుచేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఆరో తరగతి చదివే విద్యార్థికి ఏడాదికి రూ.60 వేల వరకు ఫీజు చెల్లించాల్సి వచ్చేదని, ప్రభుత్వ పాఠశాలలో అదే స్థాయి విద్య అందుబాటులోకి రావడంతో ఆ మొత్తం ఆదా అవుతోందని ఓ తల్లి ఆనందం వ్యక్తం చేసినట్లు తెలిపారు. మరో విద్యార్థిని తల్లి కూడా కార్పొరేట్




స్థాయి విద్య కోసం చెల్లించాల్సిన సుమారు రూ.లక్ష ఫీజు ఆదా అవుతోందని చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు.ఆరుట్ల పాఠశాలలో 1,500 మంది విద్యార్థులకు ప్రవేశాలు పూర్తయి, అడ్మిషన్లు లేవని బోర్డు పెట్టే పరిస్థితి రావడం ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనమని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.విద్యతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే నైపుణ్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ముచ్చర్ల ప్రాంతంలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. విద్య అందరికీ అందుబాటులో ఉండటంతో పాటు, విద్యార్థులు ఆధునిక ప్రపంచానికి అవసరమైన నైపుణ్యాలను అలవర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు.మల్లారం గ్రామంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు తన సంపూర్ణ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందించడం అవసరమని విప్ అన్నారు.విద్యాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, గ్రామస్తులు సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

అఖినపల్లి మల్లారంలో బాధిత కుటుంబానికి కుంజ సూర్య రామ్ పరామర్శ

-సంగీత మృతి పట్ల సంతాపం.. కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం
మంగపేట, అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక):

ములుగు జిల్లా మంగపేట మండలంలోని అఖినపల్లి మల్లారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ సహకార సంఘం డైరెక్టర్ యలగొండ పెద్దలక్ష్మయ్య కుమార్తె సంగీత అనారోగ్యంతో మృతి చెందడంతో, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క తనయుడు కుంజ సూర్య రామ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. సంగీత మృతి విషయం తెలుసుకున్న కుంజ సూర్య రామ్ పార్టీ నాయకులతో కలిసి ఆమె నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను



ఓదార్చారు. తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. బాధిత కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు, జాతీయ స్పైసెస్ బోర్డు డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు అయ్యోరి యానయ్య, ములుగు మార్కెట్ కమిటీ సభ్యులు కొమురం బాలన్న, లక్కీ వెంకన్న, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యుడు మురుకుట్ల నరేందర్, యువజన కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల భరత్ కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొంకతి సాంబశివరావు, టీ. కొత్తగూడెం ఉపసర్పంచ్ చెట్టిపెల్లి ప్రసాద్, గద్దల సాయి, తాలూక సంపత్, బోడ బొరయ్య, లంజపెల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

45 రోజుల్లో రైస్ మిల్లర్లు పెండింగ్ బకాయిలు చెల్లించాలి

-డిఫాల్ట్ రైస్ మిల్లర్ల ఆస్తులను గుర్తించాలి
-గడువులోగా బకాయిలు చెల్లించకపోతే ఆస్తుల జప్తుకు చర్యలు
- అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు



పెద్దపల్లి,ప్రతినిధి అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక)



డిఫాల్ట్ రైస్ మిల్లర్లు తమ పెండింగ్ బకాయిలను చెల్లించేందుకు ప్రభుత్వం 45 రోజుల గడువు కల్పించిందని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో సంబంధిత అధికారులు, డిఫాల్ట్ రైస్ మిల్లర్లతో బకాయిల వసూళ్లపై ఆయన సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి శ్రీరాములు మాట్లాడుతూ,ప్రభుత్వం కల్పించిన 45 రోజుల గడువును డిఫాల్ట్ రైస్ మిల్లర్లు సద్వినియోగం చేసుకొని, తమకు సంబంధించిన పెండింగ్ బకాయిలన్నింటినీ నిర్ణీత గడువులోగా చెల్లించాలని సూచించారు.డిఫాల్ట్ రైస్ మిల్లర్లకు సంబంధించిన స్థిర, చర ఆస్తుల వివరాలను సబ్ రిజిస్ట్రార్ అధికారులు గుర్తించి, పూర్తి వివరాలను సేకరించాలని ఆదేశించారు. ప్రభుత్వం కల్పించిన 45 రోజుల గడువులోగా బకాయిలు చెల్లించని పక్షంలో సంబంధిత రైస్ మిల్లర్ల ఆస్తులను జప్తు చేసేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఆర్డీఓ గంగయ్య, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, పౌరసరఫరాల మేనేజర్ శ్రీకాంత్, సబ్ రిజిస్ట్రార్ అధికారులు, సంబంధిత అధికారులు, డిఫాల్ట్ రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

అత్యాచారం, పోక్సో కేసులో నిందితుడికి జీవిత ఖైదు


-బాధితురాలికి రూ.5 లక్షల పరిహారం.. జీడిమెట్ల కేసులో కోర్టు తీర్పు
తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 23:



అత్యాచారం, బెదిరింపులు, లైంగిక నేరాలకు సంబంధించిన పోక్సో కేసులో నిందితుడికి న్యాయస్థానం, జీవిత ఖైదు విధించింది. బాధితురాలికి రూ.5 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించింది. జీడిమెట్ల పోలీ స్‌స్టేషన్ పరిధిలో 2015లో నమోదైన ఈ కేసులో మేడ్చల్ (అత్వెల్లి)లోని అత్యాచ ారం, పోక్సో కేసుల ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టు న్యా యమూర్తి కె. వెంకటేష్ గురువారం (అక్టోబరు 23) తీర్పు వెలువరించారు. ఈ కేసులో బోరబండ, గాంధీనగర్, నందనగర్‌కు చెందిన సయ్యద్ గౌస్ (65)ను న్యాయస్థానం దోషిగా నిర్ధారించింది. జీడిమెట్ల పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 485/2015గా నమోదైన కేసు సెషన్స్ కేసు నంబర్ 487/2018గా విచారణకు వచ్చింది. అత్యాచారం, బెదిరింపులు, పోక్సో చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద నిందితుడికి జీవిత ఖైదుతో పాటు ఇతర కారాగార శిక్షలు, జరిమానాలు విధించింది. బాధితురాలికి రూ.5 లక్షల పరిహారం చెల్లించాలని నిర్ణయించింది. ఈ కేసులో దర్యాప్తు అధికారిగా జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎ. చంద్రశేఖర్ వ్యవహరించగా, ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి. ప్రభాకర్‌రెడ్డి న్యాయస్థా నంలో వాదనలు వినిపించారు. కేసు విచారణ ప్రక్రియను జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ పర్యవేక్షించారు. నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు సిబ్బందిని కుత్బుల్లాపూర్ జోన్ డీసీపీ కోటిరెడ్డి, కుత్బుల్లాపూర్ డివిజన్ ఏసీపీ బాల గంగిరెడ్డి అభినందించారు. మహిళలు, బాలలపై నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జీడిమెట్ల పోలీసులు తెలిపారు.

శ్రీలంక అంతర్జాతీయ కరాటే పోటీల్లో జిల్లా కీడాకారునికి బంగారు పతకం

కరీంనగర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 23



శ్రీలంకలో జరిగిన అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీల్లో జిల్లాకు చెందిన విద్యార్థి కే ఆదిత్య సాయి బంగారు పతకం సాధించాడు. ఈనెల 16, 17 తేదీలలో శ్రీలంకలో నిర్వహించిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో భార తదేశం జట్టుకు ప్రాతినిధ్యం వహించిన కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాల విద్యార్థి కే ఆదిత్య సాయి అండర్ 14 బాలుర కటా విభాగంలో విశేష ప్రతిభ చాటి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడని కరాటే కోచ్ ఆర్ ప్రసన్న కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ క్రాంతి కుమార్ ఆదిత్య సాయి ని అభినందించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలపై ఆసక్తి క్రమశిక్షణ నిరంతర సాధన తో ఆదిత్య సాయి ఈ ఘనత సాధించాడని అన్నారు. కోచ్ ఆర్ ప్రసన్న కృష్ణ ఆధ్వర్యంలో ఉత్తమ శిక్షణ అందించడం దీనికి తోడ్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, తదితరులు పాల్గొనీ అతనిని అభినందించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

జాతీయ అథ్లెటిక్స్ పోటీలకు స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థిని ఎంపిక



కరీంనగర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 23

జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు జిల్లా కేంద్రంలోని ప్రాంతీయ క్రీడా పాఠశాల కు చెందిన విద్యార్థిని ఏ జాహ్నవి ఎంపికయింది. ఇటీవల అనుమకొండలోని జవహర్లాల్ నె హ్రూ స్టేడియంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో విశ ేష ప్రతిభ చాటిన జాహ్నవి తమి ళనాడు రాష్ట్రం చెన్నైలో ఈనెల 23 నుంచి 27 వరకు జరిగే 41 వ జూనియర్ జాతీయ అథ్లెటిక్స్ ఛాంపి యన్షిప్ పోటీలకు ఎంపిక అయింది. జాతీయ పోటీలలో జాహ్నవి తెలం గాణ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించనుందని ప్రాంతీయ క్రీడా పాఠశాల అథ్లెటిక్స్ కోచ్ పవన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి శ్రీనివాస్ గౌడ్, కోచులు డి పవన్, ఇంద్ర, సాయిరాం యాదవ్, శ్యాం , క్రిస్టియా, శ్రీకాంత్ తదిత రులు ఆమెను అభినందించారు.

పేదల వైద్యుడికి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలి

- డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ సేవలకు గుర్తింపు ఇవ్వాలి
- సీఎం రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ నాయకుల విజ్ఞప్తి



ఆత్మకూర్, అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక):

పేదలకు వైద్య సేవలు అందిస్తూ, దళితులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి కల్పించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 171(5) ప్రకారం సామాజిక సేవా రంగంలో ఆయనకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు వి. నరేందర్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌లకు విజ్ఞప్తి చేశారు. ఆత్మకూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, దళిత రత్న అవార్డు గ్రహీత బరుపట్ల కిరీటి మాట్లాడుతూ, డాక్టర్ రామకృష్ణ సేవలను గుర్తించి సముచిత గౌరవం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంగే మహేందర్, బరుపట్ల అయోధ్య, కొమ్ముల ప్రభాకర్, దేవరాజ్, తనుగుల పద్మారావు, జన్నారపు మహేష్, కొమ్ము రమేష్, మంద శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొండా మురళీధర్‌రావు జన్మదిన వేడుకలు

-కేక్ కట్ చేసి పండ్లు, స్వీట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



ఆత్మకూర్, అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక):

మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు జన్మదిన వేడుకలను శు క్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, కొండా అభిమాన సంఘం నాయకుడు వెల్ది లక్ష్మణమూర్తి ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద కేక్ కట్ చేసి, వృద్ధులకు, పిల్లలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణమూర్తి మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కొండా దంపతులు నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కొండా మురళీధర్‌రావు ఆయురారోగ్యాలతో ఉండి మరిన్ని సంవత్సరాలు ప్రజలకు సేవలందిం చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ జిన్న వెంకటరమణారెడ్డి (వెంకన్న), కాంగ్రెస్ మండల నాయకులు వెల్ది వెంకటేశ్వర్లు, వడ్డేపల్లి ప్రసాద్, గుండెబోయిన శ్యామ్, కుసుమ సదయ్య, సతీష్, ఎండీ సకావత్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అవినీతితోనే తెలంగాణలో కరువు కష్టాలు

-కాళేశ్వరం ప్రాజెక్టులో నాణ్యత లోపాలు
-నీటిని నిల్వ చేయలేని దుస్థితి
-టీపీసీసీ కార్యదర్శి, నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి

నంగునూరు, అక్టోబరు 23(తెలంగాణ పత్రిక):

తెలంగాణలో రైతులు ఎదుర్కొంటున్న కరువు కష్టాలకు గత బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి, అక్రమాలే కారణమని టీపీసీసీ కార్యదర్శి, సిద్దిపేట జిల్లా నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతి, నాణ్యతా లోపాల కారణంగా ప్రాజెక్టు ఆశించిన స్థాయిలో నీటిని నిల్వ చేసి వినియోగించుకోలేని పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. ప్రజాధనంతో నిర్మించిన భారీ ప్రాజెక్టు రైతులకు పూర్తిస్థాయిలో ప్రయోజనం చేకూర్చ లేక పోవడం గత పాలకుల వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో సాగునీటి ప్రాజెక్టుల పేరుతో భారీగా ఖర్చు చేసినప్పటికీ,



రైతులకు ఆశించిన ప్రయోజనాలు అందలేదని యాదగిరి ఆరోపించారు. ప్రాజెక్టుల నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇచ్చి ఉంటే నేడు సాగునీటి సమస్యలు ఇంత తీవ్రంగా ఉండేవి కావన్నారు. ప్రాజెక్టుల ద్వారా ప్రతి ఎకరాకు నీరు అందిస్తామని చెప్పిన గత పాలకులు, ప్రస్తుతం రైతులు నీరు, విద్యుత్తు కోసం ఇబ్బందులు పడుతున్న పరిస్థితికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల కరెంటు కష్టాలు, నీటి ఎద్దడికి గత పాలకుల విధానా లు కూడా కారణమని ఆరోపించిన యాదగిరి, ఇప్పుడు బీ ఆర్ ఎస్ నేతలు రైతులను పరామర్శిం చడం విడ్డూరంగా ఉందన్నారు. చేసిన తప్పులకు బాధ్యత వహించాల్సిన వారే రైతుల సమస్యలపై మొసలి కన్నీరు కార్చడం హాస్యాస్పదమని విమర్శిం చారు. "చంపినోడే తద్దినం పెట్టినట్లు" రైతుల సమస్యలకు కారణమైన వారే పరామర్శల పేరుతో రాజకీయాలు చేయడం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యాని ంచారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, నాణ్యతా ప్ర మాణాలు, ప్రజాధనం వినియోగంపై సమగ్రంగా సమీక్షించి వాస్తవాలను ప్రజల ముందుంచాలని యాదగిరి డిమాండ్ చేశారు. రైతులకు సాగునీరు, నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతుల ఇబ్బం దులను రాజకీయ విమర్శలకు పరిమితం చేయకు ండా, వారి సమస్యల పరిష్కారానికి నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని దేవులపల్లి యాదగిరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం మండల కాంగ్రెస్ నాయకులు ఆరె పల్లి సురేశ్ పాల్గొన్నారు.

ప్రతి పనికి గడువు విధించి .. వేగం పెంచాలి

ఏ-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి, బద్ది పోచమ్మ ఆలయం, 80 ఫీట్ల రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

వేములవాడ,అక్టోబర్ -23, తెలంగాణ పత్రిక.

శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల్లో భాగంగా ప్రతి దానికి గడువు విధించాలని, నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ (వీ టీఏడీఏ) ఆద్వర్యంలో రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు, అన్నదాన సత్రం, బద్ది పోచమ్మ ఆలయం, 80 ఫీట్ల రోడ్డు నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి.. ప్రతి పనికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకొని..అధికారులకు సూచన లు చేశారు. అనంతరం జిల్లా సమీకృత కార్యాల యాల సముదాయంలో దేవాదాయ శాఖ, మున్సిపల్, ఆర్ అండ్ బీ, ఎన్పీడీసీఎల్, రెవెన్యూ, పర్యాటక శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వ



హించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లా డుతూ.. శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం విస్తరణ, అభివృ ద్ధి పనులను అధికారులు సమన్వయంతో త్వరితగతిన పూర్తి పని చేయాలని సూచించారు. బద్దిపోచమ్మ ఆలయ విస్తరణ పనులను ప్రణాళిక ప్రకారం వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. కార్మికుల సంఖ్య మరింత పెంచాలని ఆదేశించారు. రాజన్న ప్రధాన ఆలయం నుంచి తిప్పాపూర్ బ్రిడ్జి వరకు చేపడుతున్న 80 ఫీట్ల రహదారి విస్తరణ పనులు గడువులోగా పూర్తి చేయాలని, విద్యుత్




టవర్లు తదితర పనులు చేపట్టాలని సూచించారు. గుడిచెరువు బండ్ పార్క్ లో టాయిలెట్ల నిర్మాణం, నిర్వహణ తదితర అంశాలపై వేములవాడ మున్సిపల్ అధికారులకు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో ఆలయ ఈవో రమాదేవి, ఆర్డీవో కే ఎస్ బీ కుమారి, ఆర్ అండ్ బీ ఈఈ భీమ్లానాయక్, ఎన్ పీడీసీఎల్ ఎస్ఈ శ్రీనివాస్, ఆలయ ఈఈ రాజేష్, ఆర్ అండ్ బీ డీఈ శాంతయ్య, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్, వీ టీ ఏ డీ ఏ, పర్యాటక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భీమారం ఆకస్మిక తనిఖీలు


-జాయింట్ కలెక్టర్ మరియు జిల్లా విద్యా శాఖ అధికారి.
-పి. చంద్రయ్య

భీమారం, అక్టోబర్ 23, తెలంగాణ పత్రిక :

భీమారం మండల కేంద్రం లో జాయింట్ కలెక్టర్ చంద్రయ్య, ఎంపీడీవో వీణా భీమారం సర్పంచ్ ఉ ష్కమల్ల విజయలక్ష్మి పున్నశీ చందు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ లో ఆకస్మిక పర్యటన చేసి స్కూల్లో విద్యా విధానం గురించి పిల్లలను అడిగి తెలుసుకోవడం జరిగింది. పక్కనే ఉన్నటువంటి మానసిక వికలాంగుల కోసం కడుతు న్న భవిత కేంద్రం నీ సందర్శించి అతి త్వరలో ఓపెన్ అవుతుందని ఎలాంటి పెండింగ్ పనులు లేకుండా చూడాలని కోరారు. ఎంపీపీ ఎస్ స్కూల్ ను సంద ర్శించి బోర్వెల్ చుట్టూ కడుతున్నటువంటి ఇంకుడు గుంతను,ఐటిడిఏ కాలనీ రైతు సెగ్యం రమాదేవి



పొలంలో తవ్వుతున్న ఊట కుంట ఫార్మ్ ఫాండ్ ను, ఆశ్రమ పాఠశాలను సందర్శించి అక్కడ కడుతున్న టాయిలెట్ వాష్ రూమ్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.... పా ఠశాలలో విద్యార్థుల శాతం మెరుగుపడాలని పిల్లలకి ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. అనంతరం భీమారం సర్పంచ్ మాట్లా



డుతూ... జిల్లా విద్యాశాఖ అధికారి మరియు జాయి ంట్ కలెక్టర్ ను జడ్పీహెచ్ఎస్ స్కూల్ కి కొంత ఫండ్ ఇవ్వాలని స్కూలు బాల్కనీలు పూర్తి గా కృంగిపోయి న కాబట్టి కొంత ఫండ్ సాంక్షన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్, ఏపీఎం జీనత్, ఎంపీఓ సతీష్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం





-పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 23

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని శుక్రవారం రోజున నిర్వహించారు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు పోలీసుల విధులు, బాధ్యతలు, చట్టాలు ఆధునిక పోలీసింగ్ విధానాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌లో నిర్వహించే రోజువారీ విధులు, వివిధ చట్టాలు, నేరాల దర్యాప్తులో ఫింగర్‌ప్రింట్ పరికరాల వినియోగం, సీసీ కెమెరాల ప్రాముఖ్యత, ట్రాఫిక్ నిబంధనలు సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు అనంతరం విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌లోని విధివిధానాలను పరిచయం చేసి, నేరాల నియంత్రణ, నేరస్థుల గుర్తింపు దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతుందని సీఐ వివరించారు ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నివారణలో పోలీసుల పాత్రను తెలియజేశారు విద్యార్థులు చట్టాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా సూచించారు ఈ కార్యక్రమంలో గంభీరావుపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

ఎండిన ఆకులు.. కూలిన ఆశలు: పత్తి రైతును ముంచేసిన తెగులు ముప్పు







మొగుళ్ళపల్లి , అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక):

చేతికందే దశలో పంటకు తెగులు కాటు.. దిగుబడిపై తీవ్ర ప్రభావం ఎకరాకు రూ.30--40 వేల పెటుబడి.. అప్పుల ఊబిలో అన్నదాతలు క్షేత్రస్థాయిలో కనిపించని అధికారులు పంటలను పరిశీలించి.. రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి కష్టించి సాగు చేసిన పత్తి పంట చేతికందే సమయంలో అకాల వర్షం,ఎర్ర తెగులు రైతుల ఆశలపై నీళ్లు చల్లుతోంది. పచ్చగా కళకళలాడాల్సిన చేలు ఎర్రబారి, ఆకులు రాలిపోతుండటంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే విత్తనాలు, పెరిగిన ఎరువుల ధరలు, పురుగుమందులు, కూలీల కోసం ఎకరాకు రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు పెట్టుబడి పెట్టిన రైతులకు ఇప్పుడు తెగులు రూపంలో మరో గండం ఎదురైంది. అప్పులు తెచ్చి సాగు చేసిన పంట దిగుబడి తగ్గిపోతే పెట్టుబడులు కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొగుళ్లపల్లి పరిసర ప్రాంతాల్లో పత్తి పంటకు తెగులు తో పంట మొత్తం పడాపోతుంది.

– నెత్తిన పిడుగులా తెగులు దాడి!

పత్తి పంట ఎదుగుదల, పూత, కాయలు ఏర్పడే కీలక దశలో ఆకులు ఎర్రబారి రాలిపోతుండటం రైతులను కలవరపెడుతోంది. ఆకుల అంచుల నుంచి ఎర్రదనం ప్రారంభమై, క్రమంగా ఆకులు ముడతలు పడి ఎండిపోతున్నాయని రైతులు చెబుతున్నారు. మొక్కల ఎదుగుదల మందగించడంతో పాటు పూత, పిందె నిలవకపోవడం, కాయలు సరిగా అభివృద్ధి చెందకపోవడం వంటి సమస్యలు కనిపిస్తున్నాయని వాపోతున్నారు. వాతావరణ మార్పులు, నేలలో పోషకాల లోపం తదితర కారణాలు పంటపై ప్రభావం చూపుతున్నాయి. అయితే పత్తి పంటను చూసి జాగ్రత్తలు చెప్పే వాళ్ళు ఎవరు లేరు, నష్టపోయిన రైతులను సూచనలు చేసే వాళ్ళే లేరు

– దిగుబడి తగ్గితే.. అప్పులు ఎలా తీర్చాలి?

పత్తి సాగు కోసం ఎకరాకు రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు ఖర్చు చేసిన రైతులు, ఆశించిన దిగుబడి వస్తుందన్న నమ్మకంతో ఉన్నారు. తీరా పంట చేతికందే సమయంలో తెగులు సోకడంతో వారి ఆశలు ఆవిరవుతున్నాయి. సాధారణంగా ఎకరాకు 8 నుంచి 10 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని ఆశించే రైతులు, ప్రస్తుత పరిస్థితుల్లో 3 నుంచి 4 క్వింటాళ్లు కూడా వస్తాయో లేదోనని ఆందోళన చెందుతున్నారు. దిగుబడి తగ్గడంతో పాటు పత్తి నాణ్యత దెబ్బతింటే గిట్టుబాటు ధర లభించదనే భయం వారిని వెంటాడుతోంది. మరోవైపు తెగులు నివారణ కోసం అదనంగా మందులు కొనుగోలు చేసి పిచికారీ చేయాల్సి రావడంతో పెట్టుబడి భారం మరింత పెరుగుతోంది.

– రైతుల వద్దకు రాని అధికారులు!

పంటలు దెబ్బతింటున్న సమయంలో రైతులకు అండగా నిలవాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితిని అంచనా వేయాలని రైతులు కోరుతున్నారు. ఏ తెగులు సోకింది, దాని నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి, ఏ మందులు ఎంత మోతాదులో వాడాలనే అంశాలపై స్పష్టమైన సూచనలు అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారుల మార్గదర్శకాలు అందుబాటులో లేకపోవడంతో కొందరు రైతులు ప్రైవేట్ పురుగుమందుల దుకాణాల వ్యాపారులు సూచించిన మందులను కొనుగోలు చేసి పిచికారీ చేస్తున్నారని చెబుతున్నారు. అయినప్పటికీ ఆశించిన ఫలితం కనిపించకపోవడంతో మరింత నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

– పంటను పరిశీలించి ఆదుకోవాలి

వ్యవసాయ అధికారులు పరిశీలించి పంట నష్టం తీవ్రంగా ఉంటే ప్రభుత్వానికి నివేదిక సమర్పించి, అర్హులైన రైతులకు నిబంధనల ప్రకారం సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అప్పులు చేసి సాగు చేసిన రైతులు పంట నష్టంతో మరింత ఆర్థిక సంక్షోభంలోకి జారిపోకుండా ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

– పెట్టుబడి కూడా దక్కేలా లేదు

తిప్పారపు సురేందర్ , రైతు, మొగుళ్లపల్లి “ఎకరాకు రూ.30 వేలకు పైగా అప్పులు తెచ్చి పత్తి సాగు చేశాను. పంట బాగా వస్తుందని ఆశించిన సమయంలోనే ఎర్ర తెగులు సోకి చేను దెబ్బతింటోంది. ఆకులు రాలిపోతున్నాయి.. పూత, కాయ నిలవడం లేదు. వేల రూపాయలు ఖర్చు చేసి మందులు పిచికారీ చేసినా ఫలితం కనిపించడం లేదు. కావున ప్రభుత్వం పత్తి రైతులను ఆదుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

శేరిలింగంపల్లిలో ఘనంగా డీహెచ్‌పీఎస్ 20వ వార్షికోత్సవాలు

–రాజ్యాంగ పరిరక్షణే లక్ష్యం.. దళితులకు సామాజిక న్యాయం కల్పించాలి!

–ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులపై శ్వేతపత్రం విడుదల చేయాలి: డీహెచ్‌పీఎస్ నాయకులు

శేరిలింగంపల్లి, అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక)

భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షిస్తూ, దళితులకు సామాజిక న్యాయం, సమానత్వం కల్పించేందుకు ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలని దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) నాయకులు డిమాండ్ చేశారు. శేరిలింగంపల్లిలో డీహెచ్‌పీఎస్ 20 సంవత్సరాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీహెచ్‌పీఎస్ జెండాను కె. వెంకటస్వామి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి టి. రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం వంటి ప్రాథమిక విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. అయితే, నేటికీ దళితులు వివిధ రంగాల్లో వివక్ష, అన్యాయాలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో దళితుల అభ్యున్నతికి అనేక హామీలు ఇస్తున్న పాలకులు, వాటిని అమలు చేయడంలో తగిన చొరవ చూపడం లేదని విమర్శించారు.

దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

ఎన్నికల మేనిఫెస్టోల్లో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఇచ్చిన సంక్షేమ హామీలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. దళిత విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఉపకార వేతనాలు, ఉన్నత విద్యలో అవకాశాలు కల్పించడంతోపాటు యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని



కోరారు. ఇళ్లు లేని పేదలకు గృహ వసతి, భూమిలేని నిరుపేదలకు భూమి అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కులవివక్ష, అంటరానితనం, దళితులపై దాడులను అరికట్టేందుకు చట్టాలను కఠినంగా అమలు చేయాలని, బాధితులకు సత్వర న్యాయం అందించాలని స్పష్టం చేశారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు కాగితాలకే పరిమితం కాకుండా, సమాజంలోని అట్టడుగు వర్గాలకు వాస్తవంగా అందేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

దళితుల అభివృద్ధి కోసం కేటాయిస్తున్న ఎస్సీ సబ్‌ప్లాన్ నిధుల వినియోగంపై ప్రభుత్వం పూర్తి పారదర్శకత పాటించాలని డీహెచ్‌పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రతి ఆర్థిక సంవత్సరంలో ఎన్ని నిధులు కేటాయించారు? ఎంత మొత్తం విడుదల చేశారు? ఇప్పటివరకు ఎంత ఖర్చు చేశారు? ఎంత మొత్తం ఖర్చు కాకుండా మిగిలిపోయింది? మిగులు నిధులను ఏయే అవసరాలకు వినియోగించారు? అనే వివరాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు. దళితుల అభివృద్ధి కోసం కేటాయించిన నిధులు విద్య, వైద్యం, ఉపాధి, గృహ నిర్మాణం, భూమి పంపిణీ, మౌలిక సదుపాయాల కల్పనకు ఎంతవరకు ఉపయోగపడ్డాయో స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. బడ్జెట్‌లో నిధులు కేటాయించడం మాత్రమే కాకుండా, వాటిని నిర్దేశించిన ప్రయోజనాల కోసం వినియోగించేలా పటిష్టమైన పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. నిధులు ఇతర అవసరాలకు మళ్లకుండా, అర్హులైన లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధుల కేటాయింపులు, విడుదలలు, ఖర్చులు, మిగులు నిధుల వివరాలతో సమగ్ర శ్వేతపత్రాన్ని విడుదల చేసి ప్రజలకు వాస్తవాలను తెలియజేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

సామాజిక న్యాయం సాధించే వరకు పోరాటం

భారత రాజ్యాంగం అణగారిన వర్గాల హక్కులకు రక్షణ కవచమని, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడటం ప్రతి ప్రభుత్వ బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు. దళితులకు సమాన అవకాశాలు కల్పించి, వారికి కేటాయించిన నిధులు వారి అభివృద్ధికే వినియోగించేలా చూడాలని కోరారు. దళితుల అభ్యున్నతికి సంబంధించిన ఎన్నికల హామీలను అమలు చేయడంతోపాటు, ఎస్సీ సబ్‌ప్లాన్ నిధుల వినియోగంపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. సామాజిక న్యాయం సాధించే వరకు ప్రజాస్వామ్యబద్ధమైన పోరాటాన్ని కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీహెచ్‌పీఎస్ మండల కార్యదర్శి ఎస్. కొండలయ్య, జెట్టి శ్రీనివాస్, ఎస్. నరసమ్మ, కె. సుధాకర్, ఎం. వెంకటేష్, కె. శివకుమార్, టి. నితీష్, దేవేందర్ యాదవ్, సంగం కుమార్, టి. జాను తదితరులు పాల్గొన్నారు..

పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నూతన కార్యవర్గం

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక)



పెద్దపల్లి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నూతన కార్యవర్గ సభ్యులు శుక్రవారం జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష ను మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు కలెక్టర్ నిపరిచయం చేసుకున్నారు. జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన సేవా కార్యక్రమాల గురించి చర్చించారు. రక్తదాన శిబిరాలు, అత్యవసర సమయాల్లో రక్తం అందించడం, ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించడం వంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు కార్యవర్గం కృషి చేయాలనీ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి జిల్లా నూతన చైర్మన్ ఎరబాటి వెంకటేశ్వర్ రావు, వైస్ చైర్మన్ సాదుల వెంకటేశ్వర్లు, కోశాధికారి పాంపాటి శ్రీకాంత్, స్టేట్ మేనేజింగ్ కమిటీ సభ్యుడు కావేటి రాజగోపాల్, డిస్ట్రిక్ట్ కమిటీ సభ్యులు డీవీఎస్ మూర్తి, గూళ్ళ అంజన్ కుమార్, వేల్పుల రమేష్, వేల్పూరి సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు. మానవ సేవే లక్ష్యంగా, ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలుస్తూ, రెడ్ క్రాస్ సేవలను జిల్లావ్యాప్తంగా విస్తరించేందుకు నూతన కార్యవర్గం కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులకు ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ దిశానిర్దేశం



జూబ్లీహిల్స్ తెలంగాణ పత్రిక

జూబ్లీహిల్స్: గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం ఉదయం తన నివాసంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు ప్రక్రియపై చర్చించారు. యోజకవర్గ పరిధిలోని అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు అయ్యేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని నవీన్ యాదవ్ దిశానిర్దేశం చేశారు. ఓటరు నమోదు ప్రాధాన్యతపై అర్హులైన పట్టభద్రులకు అవగాహన కల్పిస్తూ, నమోదు ప్రక్రియ సజావుగా జరిగేలా కృషి చేయాలని సూచించారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

–సర్పంచ్ ఐరేణి నర్సయ్య



కామారెడ్డి, అక్టోబర్ 23 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రభుత్వం అందించే పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కామారెడ్డి జిల్లా దోమకొండ సర్పంచ్ ఐరేని నరసయ్య అన్నారు శుక్రవారం దోమకొండ గ్రామపంచాయతీలోని ఆయన చాంబార్లో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నరసయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, మంత్రి సీతక్క, ఎంపీ సురేష్ షెట్కార్ సహకారంతో దోమకొండలో ఇప్పటివరకు 252 ఇండ్లను మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు త్వరలోనే నిర్మాణాలు పూర్తి చేయాలని కోరారు. ఆర్థికంగా లేనివారు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. షబ్బీర్ అలీ సహకారంతో కాంట్రాక్టర్ ద్వారా ప్రభుత్వం అందించే ఐదు లక్షల రూపాయలతో ఇల్లును నిర్మించి అందజేస్తారని తెలిపారు. దోమకొండ పెద్ద గ్రామం అయినందున షబ్బీర్ అలీ ఎక్కువ ఇళ్లను మంజూరు చేయించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

బంజపల్లి, సుల్తాన్ నగర్ కాంగ్రెస్ అధ్యక్షుల నియామకం



జుక్కల్ ఆర్సీ / (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 23

నిజాంసాగర్ మండలంలోని బంజపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గాండ్ల రమేష్, సుల్తాన్ నగర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా షేక్ చాంద్ పాషా నియమితులయ్యారు. కామారెడ్డి డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ ఆధ్వర్యంలో, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రజా పండరి నేతృత్వంలో ఈ నియామకాలు చేపట్టారు. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నూతన అధ్యక్షులకు సూచించారు.



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బలం

వన మహోత్సవంలో నాటిన మొక్కల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి

-మొక్కలకు నీరు పోసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి, అక్టోబర్ 23, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

వన మహోత్సవంలో భాగంగా నాటిన మొక్కల సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. శుక్రవారం రామారెడ్డి మండలం గొల్లపల్లి గ్రామపంచాయతీలో నిర్వహించిన మొక్కలకు నీరు పోసే కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ వన మహోత్సవం సందర్భంగా నాటిన మొక్కలకు నీరు పోశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో, నాటిన ప్రతి మొక్కను సంరక్షించి, అది ఆరోగ్యంగా పెరిగేలా చూడటం కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు, పచ్చదనం పెంపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీరు అందిస్తూ, అవి ఎండిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు మొక్కల పెంపకం, సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో నాటిన మొక్కల సంరక్షణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దామోదర్ రెడ్డి , మండల ప్రత్యేక అధికారి శ్రీకాంత్, ఎంపీడీవో నాగేశ్వర్, తహశీల్దార్ ఉమలత, సురేష్, విష్ణువర్ధన్, సుధాకర్, ధర్మారెడ్డి సర్పంచ్ కిషన్ యాదవ్ , ఉప సర్పంచ్ మధుకర్ మరియు పంచాయతీ కార్యదర్శి పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు కొత్తపల్లిలో ఎల్ నినో ప్రభావం పై అవగాహన సదస్సు

-ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ఆవరణలో
-మండల వ్యవసాయ అధికారి రాజు వెల్లడి.



కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 23.

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎల్‌నినో ప్రభావంపై అవగాహన, పంటల వైవిధ్యీకరణ అంశాలపై రైతులకు అవగాహన కార్యక్రమం నేడు లిఉదయం 9:00 గంటలకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ఫ్రూజూ), కొత్తపల్లిలి నందు నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో ఎల్‌నినో ప్రభావం, వాతావరణ పరిస్థితుల మార్పులు, వర్షపాతంలో సంభవించే మార్పుల ప్రభావం, నీటి వనరుల సమర్థ వినియోగం, పంటల వైవిధ్యీకరణ మరియు ప్రత్యామ్నాయ పంటల సాగు పద్ధతులపై వ్యవసాయ శాఖ ద్వారా సాంకేతిక సూచనలు, అవగాహన కల్పించబడును.కొత్తపల్లి పరిధిలోని రైతులందరూ ఈ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరై, వ్యవసాయ శాఖ అందించే సాంకేతిక సూచనలు, సలహాలను సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరడమైనది. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించుకోవడానికి ఈ కార్యక్రమం ఉపయోగకరంగా ఉంటుందనీ కోటగిరి మండల వ్యవసాయ అధికారి రాజు రైతులకు తెలిపారు..

ఎమ్మెల్యే సమక్షంలో జన్మదిన వేడుకలు జరుపుకున్న జూర్కి రమేష్ పటేల్

రాజేంద్రనగర్ ప్రతినిధి అక్టోబర్ 23 తెలంగాణ పత్రిక.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పిల్లోని గూడ గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జూర్కిరమేష్ పటేల్ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు .. శుక్రవారం నాడు జూర్కి రమేష్ పటేల్ జన్మదినోత్సవం కావడంతో ఉదయం కాంగ్రెస్ సీనియర్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసానికి చేరుకున్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జూర్కి రమేష్ పటేల్ తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలకమర్రి మహేందర్ ముదిరాజ్ శ్రీశైలం కె నరసింహ పి నరసింహ రామ్నాథ్ తదితరులు పాల్గొన్నారు

అక్టోబర్ 25 చలో హైదరాబాద్ జయప్రదం చేయండి

-సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు.

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక)



రైస్ మిల్లు హమాలి కార్మికులు సుల్తానాబాద్ హమాలీ కార్మిక భవన్ లో అక్టోబర్ 25 న జరిగే మహాధర్నా పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగావారు మాట్లాడుతూ అక్టోబర్ 25,న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహిస్తున్నామని కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, కనీస వేతనం నెలకు 42 వేల రూపాయలుగా నిర్ణయించాలని, కార్మికులకు సామాజిక భద్రత, ఉద్యోగ భద్రత కల్పించాలని, గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలోని రైస్ మిల్లు కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని, తదితర డిమాండ్లతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు, అక్టోబర్ 25న జరిగే ఈ ధర్నాలో రైస్ మిల్లు ఆపరేటర్స్, గుమస్తాలు, లారీ డ్రైవర్స్, హమాలీ కార్మికులు, మహిళా కూలీలు తదితర పారిశ్రామిక కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య, పెద్దపల్లి జిల్లా మున్సిపల్ సంఘం కార్యదర్శి సావనపల్లి వెంకటస్వామి సుల్తానాబాద్ మండల నాయకులు మాతంగి రాజమల్లు, రైస్ మిల్లు ఆపరేటర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నౌండ్ల బ్రహ్మచారి. హమాలీ సంఘం అధ్యక్షులు మీనుగు రాజు, ఉపాధ్యక్షులు కంకణాల కొమురయ్య, సారయ్య, రాజయ్య, సదయ్య, నరేష్ రైస్ బిల్ ఆపరేటర్స్ విలాస్, స్వామి, తిరుపతి, సదయ్య, ప్రసాద్, లక్ష్మణ్, వెంకటేష్, శంకర్, రవి, మహేందర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు

పోలీసుల విధులు.. బాధ్యతలపై విద్యార్థులకు అవగాహన







-పోలీసు వ్యవస్థపై నమ్మకం పెంపొందించడమే ఓపెన్ హౌస్ లక్ష్యం
- రాజగోపాల పేట్ ఎస్సై టి. వివేక్

నంగునూరు, అక్టోబరు 23 (తెలంగాణ పత్రిక):

పోలీసుల విధులు, బాధ్యతలపై విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు పోలీసు వ్యవస్థపై నమ్మకాన్ని పెంచడమే ఓపెన్ హౌస్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని రాజగోపాలపేట ఎస్సై టి.వివేక్ తెలిపారు. పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేట పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన ఓపెన్ హౌస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు పోలీసు వ్యవస్థ పనితీరును ప్రత్యక్షంగా తెలుసుకోవడం ద్వారా సమాజంలో పోలీసుల పాత్రను అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజగోపాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలు, వాటి పనితీరు, పోలీసులు నిర్వహించే విధులు, శాంతిభద్రతల పరిరక్షణలో వారి పాత్ర గురించి విద్యార్థులకు వివరించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుల స్వీకరణ, ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీసులు చేపట్టే చర్యలు, నేరాల నియంత్రణ, ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ కోసం నిర్వహించే విధులపై అవగాహన కల్పించారు. సమాజంలో శాంతి, భద్రతలను కాపాడటంలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తారని ఎస్సై వివేక్ వివరించారు. ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైనా చట్టపరిధిలో పోలీసులను సంప్రదించి సహాయం పొందవచ్చని తెలిపారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. సమాజంలో జరిగే అసాంఘిక కార్యకలాపాలు, అనుమానాస్పద ఘటనలపై అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అవసరమైనప్పుడు పోలీసులకు సమాచారం అందించాలని వివరించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల ప్రాధాన్యాన్ని తెలియజేశారు. విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల సేవలు, త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల భద్రత కోసం పోలీసులు చేసే సేవలను విద్యార్థులు తెలుసుకోవాలని చెప్పారు. సమాజం పట్ల బాధ్యతను గుర్తించాలనే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓపెన్ హౌస్ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పనితీరుపై ప్రత్యక్ష అవగాహన కలుగుతుందని అన్నారు. రాజగోపాలపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.కనకయ్య మాట్లాడుతూ పోలీసుల విధులపై ఉన్న సందేహాలను నివృత్తి చేసుకునేందుకు అవకాశం విద్యార్థులకు లభించిందని పేర్కొన్నారు. పోలీసు వ్యవస్థపై సానుకూల దృక్పథాన్ని పెంచిందని తెలిపారు. ప్రజలు, పోలీసుల మధ్య సత్సంబంధాలను బలోపేతం చేయడానికి ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమం దోహదపడిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు టి.కనకయ్యతో పాటు ఉపాధ్యాయుడు బీరకాయల తిరుపతి, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి జిల్లాలో 40 ప్రభుత్వ పాఠశాలల్లో 'మైండ్‌సెట్ ఆఫ్ ఎ మేకర్' కార్యక్రమం







-విద్యార్థుల్లో సృజనాత్మకత, నూతన ఆవిష్కరణల పట్ల ఆసక్తిని పెంపొందించడమే లక్ష్యం
-ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా కార్యక్రమం ప్రారంభం
-గత ఏడాది 1,800 మందికి పైగా విద్యార్థులకు ఆవిష్కరణలపై అవగాహన
-1,061కి పైగా ప్రకటనలు, 96కి పైగా ప్రాథమిక నమూనాల రూపకల్పన
-డ్రీమ్ స్టార్ట్ రైజ్ ఇన్నోవేషన్ నెట్‌వర్క్, టీ-వర్క్ సంయుక్తంగా కార్యక్రమం అమలు

పెద్దపల్లి,ప్రతినిధి అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక)

విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలను పెంపొందించడం, నూతన ఆవిష్కరణల పట్ల ఆసక్తిని కలిగించడం, సమాజంలో ఎదురయ్యే సమస్యలకు సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా పరిష్కారాలను కనుగొనే నైపుణ్యాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా డ్రీమ్ స్టార్ట్ రైజ్ ఇన్నోవేషన్ నెట్‌వర్క్ టీ-వర్క్ సంయుక్తంగా 'మైండ్‌సెట్ ఆఫ్ ఎ మేకర్' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాయి. ఈ విద్యా సంవత్సరంలో పెద్దపల్లి జిల్లాలోని 40 ప్రభుత్వ పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభమైంది.

విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణల నైపుణ్యాల అభివృద్ధి

విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, తమ చుట్టూ ఉన్న సమస్యలను గుర్తించి, వాటికి సృజనాత్మక పరిష్కారాలను రూపొందించేలా ఈ కార్యక్రమం ప్రోత్సహిస్తోంది. సమస్యల గుర్తింపు, ఆలోచనల అభివృద్ధి, డిజైన్ థింకింగ్, నమూనాల తయారీ ((ప్రోటోటైపింగ్) వంటి అంశాలపై ప్రాయోగిక అనుభవాన్ని అందిస్తోంది.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సమస్యలను విశ్లేషించే సామర్థ్యం, వినూత్నంగా ఆలోచించడం, కొత్త ఆలోచనలను ఆచరణలోకి తీసుకురావడం వంటి నైపుణ్యాలను పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు. విద్యార్థులు తమ పరిసరాల్లో ఎదురయ్యే సమస్యలను గుర్తించి, వాటికి సాంకేతిక పరిజ్ఞానంతో పరిష్కారాలను రూపొందించేలా ప్రోత్సహిస్తున్నారు.

గత ఏడాది కార్యక్రమం ద్వారా విశేష పురోగతి

'మైండ్‌సెట్ ఆఫ్ ఎ మేకర్' కార్యక్రమం గత ఏడాది గణనీయమైన ఫలితాలను సాధించింది. ఆవిష్కరణల సంస్కృతిని విద్యాసంస్థలకు విస్తరించడంతో పాటు విద్యార్థుల్లో సమస్యల పరిష్కార నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషించింది. 36కి పైగా విద్యాసంస్థలు: ఆవిష్కరణల కార్యక్రమాలను విద్యాసంస్థలకు విస్తరించారు.1,800 మందికి పైగా విద్యార్థులు: సృజనాత్మక ఆలోచనలు, సమస్యల పరిష్కారం, ఆవిష్కరణలపై అవగాహన పొందారు.1,061కి పైగా సమస్యా ప్రకటనలు: విద్యార్థులు, సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి సమస్యా ప్రకటనలుగా రూపొందించారు.
96కి పైగా ప్రాథమిక నమూనాలు: కొత్త ఆలోచనలకు తక్కువ ఖర్చుతో ప్రాథమిక రూపాలను అభివృద్ధి చేశారు.20 ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్ నమూనాలు: ప్రతిపాదించిన ఆలోచనల సాధ్యాసాధ్యాలను ప్రాథమికంగా నిరూపించే నమూనాలను రూపొందించారు. ఈ ఫలితాలు విద్యార్థుల్లో సమస్యలను విశ్లేషించడం, కొత్తగా ఆలోచించడం, ఆలోచనలను ఆచరణలోకి తీసుకురావడం వంటి నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో కార్యక్రమం సాధించిన పురోగతిని తెలియజేస్తున్నాయి.

విద్యార్థుల నుంచి పరిశ్రమల వరకు ఆవిష్కరణలకు ప్రోత్సాహం

డ్రీమ్ స్టార్ట్ రైజ్ ఇన్నోవేషన్ నెట్‌వర్క్, టీ-వర్క్ సంస్థలు పాఠశాల విద్యార్థులతో పాటు ఆవిష్కర్తలు, స్టార్టప్ సంస్థలు, మేకర్స్, పారిశ్రామికవేత్తలు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, ఇతర పరిశ్రమలు, స్థానిక సమాజాలకు నూతన ఆలోచనలను అభివృద్ధి చేసుకునే అవకాశాలను ప్రోత్సహిస్తున్నాయి.కొత్త ఉత్పత్తుల రూపకల్పన, ప్రాథమిక నమూనాల తయారీ, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం ద్వారా ఆలోచనలను వాస్తవ రూపంలోకి తీసుకురావడానికి టీ-వర్క్ తన మేకర్‌స్పేస్, సాంకేతిక వనరుల ద్వారా సహకరిస్తోంది. ఆవిష్కరణలకు అవసరమైన సాంకేతిక వనరులను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించేందుకు డ్రీమ్ స్టార్ట్ రైజ్ ఇన్నోవేషన్ నెట్‌వర్క్ కృషి చేస్తోంది.

గ్రామీణ ప్రాంతాల నుంచి భవిష్యత్తు ఆవిష్కర్తల నిర్మాణం

మంథని, పెద్దపల్లి జిల్లా పరిసర ప్రాంతాల్లోని విద్యార్థులకు తమ నూతన ఆలోచనలను వ్యక్తపరిచే అవకాశాలను కల్పించడం, స్థానిక సమస్యలకు స్థానికంగానే పరిష్కారాలను కనుగొనేలా ప్రోత్సహించడం ఈ కార్యక్రమంలోని ముఖ్య ఉద్దేశాలు. చిన్న వయస్సు నుంచే సృజనాత్మకత, సమస్యల పరిష్కార సామర్థ్యం, బృందంగా పనిచేయడం, ప్రయోగాత్మక అభ్యాసం వంటి నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా విద్యార్థులను భవిష్యత్తు ఆవిష్కర్తలుగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమం దోహదపడనుంది.ప్రతి విద్యార్థిలోనూ ఒక ఆవిష్కర్త ఉన్నాడనే నమ్మకంతో, ప్రతి కొత్త ఆలోచనకు ప్రోత్సాహం అందిస్తూ మంథని నుంచి పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఆవిష్కరణల సంస్కృతిని విస్తరించేందుకు డ్రీమ్ స్టార్ట్ రైజ్ ఇన్నోవేషన్ నెట్‌వర్క్, టీ-వర్క్ సంస్థలు కృషి చేస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేయడంతో పాటు, వారి ఆలోచనలను ప్రాథమిక నమూనాలుగా అభివృద్ధి చేసుకునే అవకాశాలను కల్పించడం ద్వారా భవిష్యత్తులో నూతన ఆవిష్కరణలకు పునాది వేస్తున్నాయి.

పుష్కరాల పనుల నిర్వహణకు శాఖల మధ్య సమన్వయం అవసరం

-గడువులోగా గోదావరి పుష్కరాల పనులను పూర్తి చేయాలి:
-రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంత రావు.

నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక)



గడువులోగా గోదావరి పుష్కరాల పనులను పూర్తి చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంత రావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంత రావు, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తో కలిసి బాసర లో గోదావరి నది పుష్కరాల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన గోదావరి పుష్కర ఘాట్లను, తదితర పుష్కరాల నిర్మాణ పనుల ప్రదేశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా పుష్కర ఘాట్ల నిర్మాణం చేపట్టాలన్నారు. వేలాది మంది పుణ్యస్నానాలకు తరలివస్తారని, భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని వారికి అవసరమైన అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలన్నారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పుష్కరాల పనులన్నింటినీ గడువులోగా పూర్తి చేయాలన్నారు. పనులు నాణ్యవంతంగా చేపట్టాలని వివరించారు. సంబంధిత శాఖల అధికారులు అంతా ఎప్పటికప్పుడు పుష్కరాల పనులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ ఉండాలని పేర్కొన్నారు. అవసరమైన మేరకు పార్కింగ్ సదుపాయం కల్పించాలని చెప్పారు. పనుల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు తమకు అందజేస్తూ ఉండాలని తెలిపారు.

పుష్కరాల పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నాం: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.

బాసరలో గోదావరి పుష్కరాల పనులన్నీ నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా చెప్పారు. పుష్కరాల పనుల వివరాలను కలెక్టర్ కమిషనర్ కు వివరించారు. వారానికి ఒకరోజు బాసరలో పుష్కర పనులపై సమీక్ష నిర్వహించడంతో పాటు, పనులకు సంబంధించి అధికారులందరికీ దిశా నిర్దేశం చేస్తున్నట్లు తెలిపారు. గోదావరి నది పుష్కరాల పనులను గడువులోగా పూర్తి చేస్తామని వివరించారు. పుణ్యస్నానాలు ఆచరించడానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని కమిషనర్, కలెక్టర్, అధికారులు దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అధికారులను సన్మానించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందించారు.ఈ పరిశీలనలో ఇన్ ఛార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాథోడ్ రమేష్, బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్ అండ్ బి ఈఈ సుభాష్, ఆలయ ఈవో అంజనా దేవి, తహసిల్దార్ పవన్ చంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పథకాల గురించి గ్రామ కార్యదర్శులకు సూచనలు ఇచ్చిన స్పెషల్ ఆఫీసర్



కామారెడ్డి ,అక్టోబర్ 23, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతిని)

కామారెడ్డి జిల్లా దోమకొండమండల స్పెషల్ ఆఫీసర్ అధ్యక్షతన ఎంపీడీవో ఎంపీవో ఏపీవో సర్పంచ్లకు పంచాయతీ కార్యదర్శులకు ,సాంకేతిక సహాయకులకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు రివ్యూ మీటింగ్ జరిగినది. చర్చించిన అంశములు ఎల్లినో ప్రభావం వలన ఉపాధి హామీపథకంలో పనుల పైన సమీక్ష ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, ప్రతి పంట పొలానికి ఫారం పాండు నిర్మించుకోవాలని, ప్రతి ఊరికి ఊట కుంట నిర్మించుకోవాలని చెప్పడం జరిగింది. మరియు ఇందిరమ్మ ఇల్లు త్వరితగతిన పూర్తి చేయాలని, సూచించడం జరిగింది. కమ్యూనిటీ సేనిటరీ కాంప్లెక్స్, ప్రతి గ్రామంలో డ్రైనేజీ ఎండ్ సోఫిట్స్ త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా సూచించారు.

రాందాస్ అగర్వాల్ జన్ సేవా సమ్మాన్ జాతీయ పురస్కారానికి డాక్టర్ బాలు ఎంపిక

-లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా చే ఢిల్లీలో అందుకోనున్న జాతీయ పురస్కారం

కామారెడ్డి ,అక్టోబర్ 23,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ సభ్యులు డాక్టర్ బాలు దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన రాందాస్ అగర్వాల్ జన్ సేవా సమ్మాన్ జాతీయ పురస్కారం 2026 కు ఎంపిక కావడం జరిగింది. ఈ అవార్డును ఈ నెల 31వ తేదీన ఢిల్లీలో నిర్వహించనున్న సమావేశంలో లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా చే అందుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ పురస్కారానికి అవకాశం కల్పించిన ఐవిఎఫ్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ గంజి రాజమౌళి గుప్త,ఐవిఎఫ్ జాతీయ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్,రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త,ఐవిఎఫ్ జాతీయ అధ్యక్షులు అశోక్ అగర్వాల్ లకు,ఐవిఎఫ్ తెలంగాణ విభాగానికి,19 సంవత్సరాలుగా సహకరిస్తున్న రక్తదాతలకు, శ్రేయోభిలాషులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ 2007లో రక్తదాన కార్యక్రమా లను కామారెడ్డి కేంద్రంగా ప్రారంభించి నేడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నామని, వ్యక్తిగతంగా 84 సార్లు రక్తదానం,తల సేమియా బాధిత చిన్నారుల కోసం 6,000 యూనిట్లకు పైగా రక్తాన్ని సేకరించడం, 350 కి పైగా రక్తదాన శిబిరాలు నిర్వహించి 30 వేల యూనిట్ల రక్తాన్ని అందజేసినందుకు, రక్తదానం పైన అవగాహన కార్యక్రమాలు,సామాజిక సేవా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించినందుకు గాను ఈ పురస్కారం అందుకోవడం జరిగిందని అన్నారు.ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో తల సేమియా బాధిత చిన్నారుల కోసం మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహించి వారి ప్రాణాలను కాపాడడం కోసం కృషి చేస్తానని అన్నారు..

జగిత్యాలలో జాతీయ ఎస్సీ ఎస్టీ హబ్ ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తల అవగాహన సదస్సు

జగిత్యాల, అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక):





భారత ప్రభుత్వ సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని హైదరాబాద్ జాతీయ ఎస్సీ--ఎస్టీ హబ్ దళిత్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (డిక్కి) సహకారంతో జగిత్యాల పట్టణంలోని సంగీత్ ఫ్యామిలీ రెస్టారెంట్లో పారిశ్రామికవేత్తల అవగాహన ప్రత్యేక విక్రేతల అభివృద్ధి సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించింది. షెడ్యూల్డ్ కులాలు షెడ్యూల్డ్ తెగలకు చెందిన పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వ పథకాలు ఆర్థిక సహాయం విక్రేతల అభివృద్ధి ప్రభుత్వ కొనుగోళ్లలో అవకాశాలు వ్యాపారాల అభివృద్ధికి అందుబాటులో ఉన్న సహాయ సహకారాలపై అవగాహన కలిగించారు. హైదరాబాద్ జాతీయ ఎస్సీ ఎస్టీ హబ్ (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్) హెడ్ ఎస్. సురేష్ డిక్కి తెలంగాణ అధ్యక్షుడు సీతారాం సభను ఉద్దేశించి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తల సాధికారతకు పారిశ్రామిక అభివృద్ధి వ్యాపార విస్తరణ వివిధ సంస్థల సహకారం ఎంతో ముఖ్యమని వివరించారు. ఈ సమావేశాల్లో విక్రేతల అభివృద్ధి నమోదు ప్రక్రియలు ప్రభుత్వ కొనుగోళ్లలో అవకాశాలు ప్రభుత్వ పథకాలు ఆర్థిక సహాయం మరియు ప్రభుత్వ శాఖలు ప్రభుత్వ రంగ సంస్థలతో వ్యాపార సంబంధాలను ఏర్పరచుకునే అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా పారిశ్రామికవేత్తలకు అందుబాటులో ఉన్న అవకాశాలపై అవగాహనతో పాటు వివిధ సంస్థల ప్రతినిధులతో నేరుగా మాట్లాడి సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం లభించింది. ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తల ప్రోత్సాహానికి కృషి ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తల్లో వ్యాపార స్ఫూర్తిని పెంపొందించడం ప్రభుత్వ కొనుగోళ్లలో వారికి అవకాశాలు కల్పించడం దేశ ఆర్థిక అభివృద్ధిలో వారి భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో జాతీయ ఎస్సీ ఎస్టీ హబ్ కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు. ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలు తమ వ్యాపారాలను విస్తరించుకోవడానికికొత్త మార్కెట్లను చేరుకోవడానికి మరియు ప్రభుత్వ రంగ సంస్థలతో వ్యాపార అవకాశాలను పొందడానికి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు జిల్లా పరిశ్రమల కేంద్రం మధ్య సమన్వయం అవసరమని వివరించారు. ఈ కార్యక్రమంలో డిక్కి జగిత్యాల కో-ఆర్డినేటర్ నల్ల శ్యామ్ సమన్వయ సహకారం అందించారు. డిక్కి ప్రతినిధులు పిట్ల బాలరాజు ఇంద్రకాంత్ ఎం. అరుణ్ కుమార్ తిరుపతి కార్తిక్ వెంకటేష్ ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

ఫామ్ పాండ్ల నిర్మాణంతో భూగర్భ జలాల పెంపు

-రైతులకు అదనపు ఆదాయం
-ఎల్నినో ప్రభావం నేపథ్యంలో ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి
-కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి ,అక్టోబర్ 23, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లారామారెడ్డి మండలం గొల్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పర్యటించి, కందూరి భూలక్ష్మి రైతు పొలంలో నిర్మాణంలో ఉన్న వ్యవసాయ క్షేత్రపు నీటి కుంట (ఫామ్ పాండ్) పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతుతో మాట్లాడుతూ, వ్యవసాయ క్షేత్రాల్లో ఫామ్ పాండ్ల నిర్మాణం చేపట్టడం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకోవచ్చని, తద్వారా భూగర్భ జలాల పెంపునకు దోహదపడటంతో పాటు పంటలకు అవసరమైన సమయంలో సాగునీరు అందించుకోవచ్చని తెలిపారు. ఫామ్ పాండ్లలో చేపల పెంపకం చేపట్టడం ద్వారా రైతులు అదనపు ఆదాయాన్ని పొందవచ్చని పేర్కొన్నారు. ప్రస్తుత ఎల్నినో ప్రభావం నేపథ్యంలో వర్షపాతం లోటు, భూగర్భ జలాల తగ్గుదల వంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నీటి లభ్యతను బట్టి పంటల సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని, తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రతి నీటి బొట్టును సమర్థవంతంగా వినియోగించుకుంటూ, నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు. ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించి, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయంలో తగిన మార్పులు చేసుకోవడం ద్వారా పంట నష్టాలను తగ్గించుకోవడంతో పాటు రైతులు మెరుగైన ఆదాయం పొందేందుకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ దామోదర్ రెడ్డి , మండల ప్రత్యేక అధికారి శ్రీకాంత్, ఎంపీడీవో నాగేశ్వర్, తహశీల్దార్ ఉమలత, ఏ ఈ పంచాయతీ రాజ్ సురేష్, ఏ ఈ ఆర్డబ్ల్యూఎస్ విష్ణువర్ధన్, ట్రాన్స్కో ఏయి సుధాకర్, ఏపిఎం ధర్మారెడ్డి సర్పంచ్ కిషన్ యాదవ్ , ఉప సర్పంచ్ మధుకర్ మరియు పంచాయతీ కార్యదర్శి పాపిరెడ్డి పాల్గొన్నారు.

నూకపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీ సమస్య పరిష్కారానికి చర్యలు

-ఎస్‌బీఎం నిధులు కేటాయించాం.. పూర్తిస్థాయిలో సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం: మున్సిపల్ కమిషనర్



జగిత్యాల అక్టోబర్ 23 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి



జగిత్యాల: నూకపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీలోని డంపింగ్ యార్డ్ నుంచి వెలువడుతున్న పొగతో కాలనీవాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై జగిత్యాల మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్ స్పందించారు. స్థానిక కౌన్సిలర్ దేవేందర్ నాయక్‌తో కలిసి కాలనీ వాసులతో చర్చించి సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. గత రెండు నెలల క్రితం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలోనే ఎస్‌బీఎం (స్వచ్ఛ భారత్ మిషన్) ద్వారా నిధులు కేటాయించినట్లు ప్రజలకు తెలియజేసినట్లు కమిషనర్ పేర్కొన్నారు. ప్రస్తుతం డంపింగ్ యార్డ్‌లో పొగ రాకుండా ట్రాక్టర్ ద్వారా మొరం పోయించి, కాలనీవాసులకు మళ్లీ ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధి చేకూర్చాలి

-కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి ,అక్టోబర్ 23 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాలోరెండో విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అందజేశారు. రామారెడ్డి మండలం గొల్లపల్లి గ్రామపంచాయతీలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడతలో భాగంగా కొత్తగా ఇళ్లు మంజూరైన అటికెల భూమయ్య, గణేష్‌లకు మంజూరు పత్రాలను అందజేశారు. అనంతరం లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం పేదలకు సొంతింటి కల్పనే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు మంజూరైన ఇళ్లను నిబంధనల ప్రకారం నిర్మించుకోవాలని సూచించారు. ఇళ్ల నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధిదారులు తమ సొంతింటి కలను సాకారం చేసుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనం చేకూరేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ దామోదర్ రెడ్డి , మండల ప్రత్యేక అధికారి శ్రీకాంత్, ఎంపీడీవో నాగేశ్వర్, తహశీల్దార్ ఉమలత, ఏ ఈ పంచాయతీరాజ్ సురేష్, ఏఈఆర్డబ్ల్యూఎస్ విష్ణువర్ధన్, ఏఈ రాసుకో సుధాకర్, ఏపీఓధర్మారెడ్డి సర్పంచ్ కిషన్ యాదవ్ , ఉప సర్పంచ్ మధుకర్ మరియు పంచాయతీ కార్యదర్శి పాపిరెడ్డి పాల్గొన్నారు.

అలై బలై కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులతో హనుమంత్ షిండే ఆత్మీయ కలయిక



జుక్కల్ ఆర్సీ / (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 23

దసరా పండుగ సందర్భంగా నిర్వహించిన అలై బలై కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గ మాజీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే హనుమంత్ షిండే పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు అధైర్యప డవద్దని, రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధైర్యం చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు తాను అన్ని విధాలా అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మత్తు వద్దు మోసపోవద్దు


-ఎల్లారెడ్డిడీఎస్పీ శ్రీనివాసరావు



కామారెడ్డి ,అక్టోబర్ 23 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

గ్రామీణ ప్రాంత ప్రజలు చట్టాలపై అవగాహన పెంచుకుని, మాద కద్రవ్యాలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శుక్రవారం తాడ్వాయి మండలంలోని సంతాయిపేట్ గ్రామంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గ్రామాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చడంలో భాగస్వా ములు కావాలని కోరారు. ఆన్‌లైన్ మోసాలు హెచ్చరిస్తున్న నేపథ్యంలో తెలియని వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు ఎవరికీ చెప్పవద్దని, అనుమా నాస్పద లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి లేదా సైబర్ నేరం జరిగినప్పుడు 1903 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. అలాగే, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని చెప్పారు. పిల్లలను పనుల్లో పెట్టకుండా బడికి పంపాలని, బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా తీవ్రమైన నేరమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐ వీరయ్య, తాడ్వాయి ఎస్సై నరేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



రాజేంద్రనగర్ ప్రతినిధి అక్టోబర్ 23 తెలంగాణ పత్రిక.

ఓ గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుర్తుతెలియని ఓ వ్యక్తి షాద్నగర్ నుండి హైదరాబాద్ వైపు కాలినడకున్న వెళ్తుండగా వెనుక నుంచి గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందినట్లు తెలిపారు మృతుడు 35 నుండి 45 సంవత్సరాల వయస్సు ఉన్నట్లు తెలిపారు చేతిపై పచ్చబొట్టు గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.



ప్రజా క్షేత్రంలో తెలంగాణ రక్షణ సేన పంచజన్యం'తో కవిత రాజకీయ పోరు

-ఐదు ప్రజా సంక్షేమ లక్ష్యాలతో కొత్త రాజకీయ ప్రయాణం ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో తొలి అడుగు

తెలంగాణ పత్రిక ప్రత్యేక రాజకీయ విశ్లేషణ

తెలంగాణ రాజకీయ పవనాల్లో సరికొత్త అధ్యాయం ఆవిష్కృతమవుతోంది. తెలంగాణ ఉద్యమ మంటల్లో గళమెత్తి, సబ్బండ వర్గాల ఆకాంక్షలకు ప్రతిరూ పంగా నిలిచిన కల్వకుంట్ల కవిత ఇప్పుడు స్వతంత్ర రాజకీ య అస్తిత్వాన్ని చాటేందుకు సమర శంఖం పూరిం చారు. తెలంగాణ రక్షణ సేన పేరుతో కొత్త రాజకీయ వేదికకు శ్రీకారం చుట్టిన ఆమె, పంచజన్యం పేరుతో ప్రకటించిన ఐదు ప్రధాన ప్రజా సంక్షేమ లక్ష్యాలతో సరికొత్త రాజకీయ రథాన్ని ముందుకు నడిపిస్తు న్నారు. తాజాగా పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి అభ్యర్థిని ప్రకటిం చడం ద్వారా ఆమె రాజకీయ ప్రయాణం కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, ప్రత్యక్ష ఎన్నికల సమరానికి సిద్ధమైందనే స్పష్టమైన సంకేతాలను పంపింది.

పంచజన్యం.. ప్రజల గుండెల్లో నిలిచే ఐదు దివ్య మంత్రాలు

రాజకీయ రంగంలో కేవలం నినాదాలు కాలమ్ చెల్లిన వైనం. ప్రజల జీవన ప్రమాణాలను మార్చే స్పష్టమైన విధానాలు ఉన్నప్పుడే నాయకత్వానికి సార్థకత చేకూరుతుంది. ఈ సత్యాన్ని గుర్తించిన కవిత, తెలం గాణ సమాజం ఎదుర్కొంటున్న అత్య ంత కీలకమైన ఐదు అంశాలను తన అజెండాగా ప్రకటించి రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నా రు. మొదటిది, పేదోడి పిల్లవాడికి కూడా నాణ్యమై న, కార్పొరేట్ స్థాయి విద్య ఉచితంగా అందాలనే ఉచిత విద్య లక్ష్యం. రెండవది, వైద్యం అందక ఏ ఒక్క ప్రాణం పోకూడదనే ఉద్దేశంతో ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ భరోసాతో కూడిన ఆరోగ్య సేవలు అందించడం. మూడవది, డిగ్రీలు చేతిలో ఉన్న నిరు ద్యోగ యువ తకు ఉపాధి అవకాశాలను కల్పించే స్పష్టమైన ప్రణాళిక. నాలుగవది, ప్రభుత్వ కార్యాల యాల చుట్టూ తిరగలేక సతమతమయ్యే అన్నదాత లకు అండగా ప్రత్యేక సహాయ వ్యవస్థ ఏర్పాటు చేయడం. ఐదవది, అన్ని వర్గాలకు రాజ్యాధికార ంలో, సంపద పంపిణీలో సముచిత స్థానం కల్పించే సమతెలంగాణ నిర్మాణం. విద్య, వైద్య రంగాల్లో సామాన్యులు పడుతున్న వేదనను కవిత లోతుగా అర్థం చేసుకున్నారనడానికి ఈ అజెండానే ప్రత్యక్ష నిదర్శనం. ప్రతి కుటుంబానికి భరోసా ఇచ్చే ఈ ఐదు లక్ష్యాలు రాబోయే రోజుల్లో ప్రజా మద్దతుకు



బలమైన ప్రాతిపదికగా మారను న్నాయి.

అట్టడుగు వర్గాలకు పెద్దపీట.. చారిత్రాత్మక నిర్ణయాలు

రాజకీయ రంగంలో అన్ని కులాలకు, మతాలకు సమాన హక్కులు కల్పించాలనే సమున్నత ఉద్దేశం తో కవిత సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామీణ స్థా యి కమిటీలలో అన్ని కులాలకు, మతాలకు సము చిత పదవులు కేటాయించి రాజకీయ చరిత్రలోనే సంచలనం సృష్టించారు. ముఖ్యంగా, అన్ని కమిటీ లలో మహిళలకు ముప్పై మూడు శాతం పదవులు కేటాయించడం ద్వారా మహిళా లోకానికి అత్యుత ్తమ ప్రాధాన్యత ఇస్తూ వారిని రాజకీయంగా ముందు కు తీసుకురావడం సర్వత్రా అభినందనీయం.

ఉద్యమ కెరటం నుంచి స్వతంత్ర నాయకత్వం వైపు

తెలంగాణ ఉద్యమ వేడిలో కవిత పాత్ర చరిత్ర చెరగనిది. తెలంగాణ జాగృతి సంస్థ ద్వారా బతుక ్మ్మ పండుగను విశ్వవ్యాప్తం చేసి, సాంస్కృతిక రూపాలతో మహిళలను ఉద్యమంలోకి రప్పించిన ఆమె నాయ కత్వ ప్రతిభ అసాధారణం. సంస్కృతిని రాజకీయ చైతన్యంగా మార్చిన ఘనత ఆమెకే దక్కుతుంది. గతంలో క్రియాశీలక భూమిక పోషిం చిన ఆమె, మారుతున్న రాజకీయ పరిణా మాల నేపథ్యంలో ఇప్పుడు సొంతంగా పార్టీని ఏర్పాటు చేసి ప్రజల ముందుకు వచ్చారు. కుటుంబ రాజకీ య నీడ నుంచి బయటపడి, సొంత శక్తిసామ ర్థ్యాల తో తనకంటూ ఒక ప్రత్యేక రాజకీయ ముద్ర వేసు కోవడానికి ఆమె వేస్తున్న అడుగులు యువ నాయ కత్వానికి స్ఫూర్తిదా యకం. కేవలం ఐదు నెలల స్వల్প వ్యవధిలోనే ప్రజా సమస్యల పరిష్కా రమే ధ్యేయంగా ముందుకు సాగు తూ.. ప్రభుత్వా నికి



ఎప్పటికప్పుడు తగిన సూచనలు చేస్తూ, అవస రమై న సందర్భాల్లో హెచ్చరిస్తూ ఆ సమస్యలను పరిష్కరి ంపజేయడం ఆమె నాయకత్వ దక్షతకు నిదర్శనం.

ఎమ్మెల్సీ బరిలో తొలి అడుగు.. వ్యూహాత్మక సమరం

కొత్త పార్టీని కేవలం కాగితాలకే పరిమితం చేయకు ండా, తొలి అడుగులోనే ఎన్నికల రణక్షేత్రంలోకి దూకడం కవిత తెగువకు నిదర్శనం. వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజక వర్గానికి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్‌ను తమ పార్టీ అభ్యర్థిగా ప్రకటించడం ద్వారా ఆమె తన వ్యూహాత్మక పరిపక్వతను చాటుకున్నారు. ఉద్యమ నేపథ్యం ఉన్న విద్యావంతుడికి పట్టం కట్టడం ద్వారా పట్టభద్రుల ఓటర్లను నేరుగా ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో లభించే ప్రతి ఓటు, ప్రతి స్పందన తెలంగాణ రక్షణ సేనకు బలమైన పునాది రాళ్లుగా మారనున్నాయి. క్షేత్రస్థాయిలో పార్టీ యం త్రాంగాన్ని పటిష్టం చేసేందుకు ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు అత్యంత కీలకమైన వేదికగా నిలబడబో తున్నాయి.

మహిళలు, యువత, బహుజనుల ఆశల దీపిక

మహిళా సాధికారత కోసం ఎల్లప్పుడూ పరితపించే కవిత, ఇప్పుడు రాజకీయంగానూ మహిళలు, యు వత, వెనుకబడిన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు. నిరుద్యోగం, మహిళల రక్షణ, రైతుల సంక్షేమం వంటి అంశాలపై ఆమె చేస్తున్న పోరాటం సమాజంలో పెను మార్పునకు నాంది పలుకుతుంది. ఆమె వెన్నంటి నడిచేందుకు యువత, మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వస్తుండటం ఈ కొత్త ఉద్యమ విజయానికి స్పష్టమైన సంకేతం. పంచజన్యం మోగించిన సమర శంఖం తెలంగాణ గడ్డపై సరికొత్త రాజ్యాధికార ఆకాంక్ష లకు బీజం వేసింది. ప్రజా మద్దతుతో తెలంగాణ రక్షణ సేన రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో తిరుగు లేని శక్తిగా ఎదుగుతుందని విశ్లేషకులు సైతం మాట్లాడుకుంటున్నారు....

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతిభ: జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన నామాపూర్ విద్యార్థిని వంశిక

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం నామాపూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని గూడెపు వంశిక జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక కావడం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో వంశికను కలిసి ప్రత్యేకంగా అభినందించి, జాతీయ స్థాయిలోనూ రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వంశిక క్రికెట్‌లో సాధించిన విజయాలు, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన తీరు, భవిష్యత్తు లక్ష్యాల గురించి కేటీఆర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్న గ్రామీణ ప్రాంత విద్యార్థినులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, వంశికకు అన్ని విధాలా అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. అక్టోబర్ 10 నుంచి 13వ తేదీ వరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల్లో వంశిక అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించింది. కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల జిల్లాలతో కూడిన ఉమ్మడి జిల్లా జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన ఆమె, తన నాయకత్వ ప్రతిభతో జట్టును సెమీఫైనల్స్‌కు చేర్చడంలో కీలక పాత్ర పోషించింది. బౌలింగ్‌లోనూ ప్రతిభ కనబరిచి ప్రశంసలు అందుకుంది. వచ్చే నవంబర్ మొదటి వారంలో జమ్మూ కాశ్మీర్‌లో జరగనున్న జాతీయ స్థాయి క్రికెట్ పోటీల్లో వంశిక తెలంగాణ తరపున తన ప్రతిభను చాటనుంది. గ్రామీణ ప్రాంత పాఠశాలలో చదువుకుంటూ జాతీయ స్థాయికి ఎంపిక కావడం పాఠశాలతో పాటు నామాపూర్ గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. వంశిక సాధించిన విజయానికి కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయుడు కుంట శ్రీనివాస్‌ను, ఆమెకు ప్రోత్సాహం అందించిన పాఠశాల ఉపాధ్యాయులను ఈ సందర్భంగా అభినందించారు. జాతీయ స్థాయి పోటీల్లోనూ వంశిక విజయాలు సాధించి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

జనగణనలో బీసీ కులగణన కాలం చేర్చాలి

-ఎస్సీ--ఎస్టీ, బీసీ, రైతు డిక్లరేషన్ హామీలను అమలు చేయాలి..!

-బిఎల్ఎఫ్రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ డిమాండ్

కామారెడ్డి ,అక్టోబర్ 23, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కేంద్ర ప్రభుత్వం నిర్వహించనున్న 2027 జనగణనలో బీసీ కులగణన కాలమ్ను చేర్చాలని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రకటించిన బీసీ, ఎస్సీ--ఎస్టీ, రైతు డిక్లరేషన్ల హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం బహుజన లెఫ్ట్ ఫ్రంట్ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 2026 అక్టోబర్ 23 నుంచి నవంబర్ 2 వరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లా కేంద్రాల్లో నిర్వహించనున్న రౌండ్ టేబుల్ సమావేశాలను జయప్రదం చేయాలని ఆయన ప్రజాస్వామికవాదులు, సామాజిక న్యాయ ఉద్యమకారులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాలు, రైతు సంఘాలు, కార్మిక సంఘాలు, విద్యార్థి, యువజన సంఘాలకు విజ్ఞప్తి చేశారు. ఈరోజు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో దండి వెంకట్ మాట్లాడుతూ, దేశంలో సామాజిక న్యాయం సాధించాలంటే కులాలవారీగా జనాభా లెక్కలతో పాటు ప్రజల సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి స్థితిగతులపై సమగ్ర సమాచారం సేకరించి ప్రజల ముందుంచాల్సిన అవసరం ఉందన్నారు. బిఎల్ ఎఫ్ రాష్ట్ర నాయకులు ఎస్. సిద్ది రాములు మాట్లాడుతూ దేశ జనాభాలో బీసీలకు సంబంధించిన కచ్చితమైన గణాంకాలు అందుబాటులో ఉంటేనే విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం, సంక్షేమ పథకాలు, బడ్జెట్ కేటాయింపుల్లో జనాభా దామాషా ప్రకారం న్యాయం చేయడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. బిఎల్ ఎఫ్ రాష్ట్ర నాయకురాలు సబ్బని లత మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహించే జనగణనలో బీసీల కులాలవారీ జనాభా వివరాలను నమోదు చేయడానికి ప్రత్యేక కాలమ్ను చేర్చాలని ఆమె డిమాండ్ చేశారు. బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కోయడ నర్సింహులు మాట్లాడుతూ కులగణన ద్వారా వెలుగులోకి వచ్చే సామాజిక, ఆర్థిక అసమానతలను తొలగించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టమైన విధానాలను రూపొందించాలని కోరారు. బిఎల్ ఎఫ్ రాష్ట్ర కమిటి సభ్యులు మేత్రి రాజశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రకటించిన బీసీ, ఎస్సీ--ఎస్టీ, రైతు డిక్లరేషన్ల హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించకుండా, వాటి అమలుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి బిఎల్ ఎఫ్ జిల్లా కన్వీనర్లు కె.మధు, కె. శ్రీనివాస్ లు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో బిడిఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు తెల్లారే సంజయ్, బిఎల్ ఎఫ్ నగర నాయకులు హైమద్ హుస్సేన్,చంద్రా గౌడ్, మాధవ్, లక్ష్మి, దుర్గా,గీతాంజలి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమిపూజ

-పేదల సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యం: ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

తెలంగాణ పత్రిక, అక్టోబర్ 23 కామారెడ్డి ప్రతినిధి:



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని 13వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నిర్వహించిన భూమిపూజ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాల సొంతింటి కల నెరవేరుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇళ్ల నిర్మాణ పనులను ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా చేపట్టి, తమ సొంతింటి కలను సాకారం చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు మున్సిపాలిటీ తరపున అవసరమైన సహకారం అందిస్తామని ఆమె తెలిపారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ లలిత చిట్టిబాబు, ఆర్వో గోపాల్ రెడ్డి, రాజు కుమార్, వార్డు అధికారులు వినయ్, దీప్తి, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల క్రిటికల్ కేర్లో అపరిశుభ్రతపై పట్టింపేది

-ఐసీయూ, ఏఎంసీ వార్డుల వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారం.. సూపర్వైజర్ల పర్యవేక్షణ ఏదీ?

తెలంగాణ పత్రిక -- ప్రతినిధి జగిత్యాల, అక్టోబర్ 23,

జగిత్యాల క్రిటికల్ కేర్ ఆసుపత్రిలో పారిశుద్ధ్య నిర్వహణపై పర్యవేక్షణ కొరవడిందా? రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన కీలక ప్రాంతాల్లోనే అపరిశుభ్రత కనిపిస్తుండటంతో సూపర్వైజర్ల విధుల నిర్వహణపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆసుపత్రిలోని ఐసీయూ, ఏఎంసీ వార్డుల సమీపంలో నేలపై మురికి, చెత్తాచెదారం పేరుకుపోయిన దృశ్యాలు ఆందోళన కలిగిస్తున్నాయి. రోగుల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన ఆసుపత్రిలో ఇలాంటి పరిస్థితులు కనిపించడం పారిశుద్ధ్య పర్యవేక్షణ తీరుపై సందేహాలు కలిగిస్తోంది.

సూపర్వైజర్ల పర్యవేక్షణ ఏమైనట్లు?

ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, పారిశుద్ధ్య సిబ్బందితో క్రమం తప్పకుండా శుభ్రత పనులు చేయించడం, వైద్య వ్యర్థాలను నిబంధనల ప్రకారం తొలగించేలా చూడటం సూపర్వైజర్ల పర్యవేక్షణలో కీలకమైన బాధ్యతలు. అయినప్పటికీ, కీలక వార్డుల పరిసరాల్లోనే అపరిశుభ్రత కనిపిస్తుంటే పర్యవేక్షణ ఎంతవరకు జరుగుతోందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. రోగులు, వారి సహాయకులు నిరంతరం తిరిగే ప్రాంతాల్లో మురికి పేరుకుపోవడం వల్ల ఇన్ఫెక్షన్ల ప్రమాదం పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా ఐసీయూ వంటి సున్నితమైన వైద్య విభాగాల పరిసరాల్లో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

ఉన్నతాధికారులు స్పందించాలి

ఆసుపత్రిలో పారిశుద్ధ్య నిర్వహణపై ఉన్నతాధికారులు తక్షణమే దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. సూపర్వైజర్లు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తున్నారా? శుభ్రత పనులు క్రమం తప్పకుండా జరుగుతున్నాయా? అనే అంశాలపై తనిఖీలు చేపట్టి, లోపాలు గుర్తిస్తే బాధ్యులకు తగిన సూచనలు ఇవ్వాలని కోరుతున్నారు. రోగులకు వైద్యం అందించే ఆసుపత్రిలోనే అపరిశుభ్రత కనిపిస్తే పరిస్థితిని పర్యవేక్షించాల్సిన బాధ్యత ఎవరిది? సూపర్వైజర్లు, సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి క్రిటికల్ కేర్ ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటారా? అనేది వేచి చూడాలి.

వర్గీకరణలో నేతకానీలకు జరిగిన అన్యాయంపై నేతకానిలా పోరుబాట

-నవంబర్ 15న "హలో నేతకాని - చలోఉస్మానియా"

-సాయిని ప్రసాద్ నేత (ప్రోగ్రాం కన్వీనర్ రాష్ట్ర అధ్యక్షులు నేతకాని విద్యార్థి సంఘం)



తెలంగాణ పత్రిక దండేపల్లి అక్టోబర్ 23 :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆశాస్త్రీయంగా చేపట్టిన ఎస్సీ వర్గీకరణలో నేతకాని కులానికి తీవ్ర అన్యాయం జరిగిందని,ఈ అన్యాయం పట్ల నేతకానిలు చేపట్టిన పోరుబాటలో భాగంగా నవంబర్ 15న హలో నేతకాని-చలో ఉస్మానియా కార్యక్రమాన్ని రాష్ట్రస్థాయిలో పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం జరిగిందని ప్రోగ్రాం కన్వీనర్ నేతకాని విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాయిని ప్రసాద్ నేత తెలిపారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్త పర్యటనలో భాగంగా నేడు దండేపల్లి మండల కేంద్రంలో నేతకాని కుల సంఘం మండల అధ్యక్షులు జాడి రాజన్న,దూట సాయికుమార్ నేతృత్వంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి సన్నాక సమావేశానికి ప్రసాద్ నేత ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వర్గీకరణలో నేతకానిలు ఏ విధంగా నష్టపోయారో వివరించారు ప్రభుత్వాలు స్పందించే విధంగా తమకు న్యాయం జరిగే దిశగా కార్యక్రమాలు చేపడుతూ నేతకాని సమా జాన్ని చైతన్య పరిచి ఉద్ధృతంగా ఉద్యమాలు నిర్వహించబోతున్నట్లు వివరించారు. దానిలో భాగంగా హలో నేతకాని చలో ఉస్మానియా కార్య క్రమానికి దండేపల్లి మండల నేతకానికుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తద్వారా చైతన్యవంతమై భవిష్యత్తు ఉద్యమాలకు పాటుప డాలని కోరారు.2002లో చేపట్టిన ఎస్సీ కులాల వర్గీకరణ ఏబిసిడి అను నాలుగు గ్రూపులుగా విభజించబడినప్పుడు 2024 వర్గీకరణలో 1 2 3 అని మూడు గ్రూపులుగా ఎందుకు విభజించారో తెలియజేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అని ప్రశ్నించారు? ఇలాంటి అనేక అం శాలను చలో ఉస్మానియాలో చర్చించబోతున్నట్లు వివరించారు ఈ కార్యక్రమంలో కార్యక్రమ వైస్ చైర్మన్ బోర్లకుంట ప్రభుదాస్,కో కన్వీనర్ జాడి గంగాధర్,దండేపల్లి మండల నేతలు తదితరులు పాల్గొన్నారు.

ఆరేపల్లిలో అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపీడీవో

-వాటర్ హార్వెస్టింగ్, మునగ తోటల పెంపకం పనుల తనిఖీ

తెలంగాణ పత్రిక, అక్టోబర్ 23 రాజంపేట/ కామారెడ్డి ప్రతినిధి:



కామారెడ్డి జిల్లా రాజంపేట మండల పరిధిలోని ఆరేపల్లి గ్రామ పంచాయతీని శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. సూర్యరాజి రావు సందర్శి ంచారు. ఈ సందర్భంగా గ్రామంలో వివిధ ప్రభుత్వ పథకాల కింద చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. గ్రామంలో వి.బి.జి. రామ్జీ పథకం కింద నిర్మించిన నీటి సంరక్షణ గుంటలు, వ్యవసాయ క్షేత్రాల్లో ఏర్పాటు చేసిన నీటి గుంటల పనులను తనిఖీ చేశారు. అనంతరం శుక్రవారం డ్రై డే కార్యక్రమంలో భాగంగా మొక్కలకు నీరు పోశారు. ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సాగు చేస్తున్న మునగ తోటలను సందర్శించి, మొక్కల పెంపకం, సంరక్షణపై తగిన సూచనలు చేశారు. అనంతరం ఆరేపల్లి ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులతో పాటు విద్యా, బాలల సంక్షేమ కార్యక్రమాల అమలును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి. సూర్యరాజి రావు, సహాయ కార్యక్రమ అధికారి శ్రుతి, సాంకేతిక సహాయకుడు రాజు, క్షేత్ర సహాయకుడు రాజు, పంచాయతీ కార్యదర్శి సౌందర్య, ఉపాధి హామీ కూలీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడికి పద్మశాలీల అపురూప కానుక:

శ్రీ పద్మావతి అమ్మవారికి పుట్టింటి ఓడి బియ్యం సమర్పణ

-సిరిసిల్ల పద్మశాలీలు ఆధ్వర్యంలో..





.సిరిసిల్ల పుణ్యభూమిలో శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా సాగుతున్నాయి. తరతరాలుగా వస్తున్న పవిత్ర ఆచారాలను పునరావృతం చేస్తూ సిరిసిల్ల పద్మశాలీలు తమ వంశపు ఆడపడుచు అయిన శ్రీ పద్మావతి అమ్మవారికి భక్తిప్రపత్తులతో పసుపు కుంకుమలు మరియు పవిత్ర ఓడి బియ్యం సమర్పించి తమ అపూర్వమైన భక్తిబంధాన్ని చాటుకున్నారు. భగవంతుడినే ఇంటి అల్లుడిగా పొందిన పద్మశాలీల సాంస్కృతిక వైభవం మరియు ఆధ్యాత్మిక ప్రాశస్త్యం సమస్త సమాజాన్ని పరవశింపజేస్తోంది. పద్మావతి అమ్మవారిని తమ స్వంత బిడ్డగా భావించి ఓడి బియ్యం సమర్పించే దివ్యమైన పుట్టింటి సంప్రదాయం పద్మశాలీల హృదయ వైశాల్యానికి నిదర్శనం. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీ తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామిని తమ ఇంటి అల్లుడిగా మరియు బావగా కీర్తించే అరుదైన బాంధవ్యం ప్రపంచంలో ఏ సమాజానికి లేని అపూర్వ గౌరవం. తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో నారాయణవనం పద్మశాలీలు సమర్పించే పట్టు వస్త్రాల ఆనవాయితీ శతాబ్దాలుగా స్వామివారి మూలవిరాట్టుకు అలంకారంగా నిలవడం వారి పవిత్రతకు సాక్ష్యం. మానవాళి మానసంరక్షణ కోసం వస్త్ర సృష్టి చేసిన మార్కండేయ మహర్షి మరియు భావనా రుషి వారసత్వం వారి రక్తంలోనే నిండియుండటం వారి దివ్య జన్మఫలం. అంగమంతయూ భక్తితో నింపి నిష్ణాతుడైన నేతన్న తన చేతివేళ్లతో దారాలను పేని తయారుచేసే పట్టు వస్త్రాలు సాక్షాత్తు దేవుళ్లే ధరించే శ్రేష్ఠమైన కానుకలుగా నిలవడం వారి నైపుణ్యానికి మకుటం. స్వయంకృషి, క్రమశిక్షణ, సత్యనిష్ఠ మరియు ధర్మబద్ధమైన జీవనం గడుపుతూ సమాజానికి వస్త్రాన్నం అందించే త్యాగనిరతి వారి ప్రత్యేకత. హైందవ సంప్రదాయాలు మరియు ఆలయ సంస్కృతిని కాపాడుకోవడంలో పద్మశాలీలు ప్రదర్శించే కట్టుబాటు అందరికీ మార్గదర్శకం. భావితరాలకు తమ సంస్కృతిని, మూలాలను, ఆచార వ్యవహారాలను చెక్కుచెదరకుండా అందిస్తున్న కుటుంబ వ్యవస్థ మరియు ఐక్యత సమస్త సమాజానికి ఆదర్శం. మగ్గం నేసే నిశ్చలమైన ఏకాగ్రతను భక్తిగా మార్చి ప్రతి నూలు పోగులోనూ భగవన్నామ స్మరణను నింపే ఆధ్యాత్మిక సాధన వారి స్వంతం. శ్రీ వేంకటేశ్వర స్వామిని అల్లుడిగా భావించి సమస్త సమాజానికి ఆశీస్సులు అందాలని కోరుకునే వారి విశాలమైన భావన ప్రతి హృదయాన్ని దండమిల్లేలా చేస్తుంది. భూలోక వైకుంఠమైన తిరుమల క్షేత్రంలో సైతం శ్రీవారి బ్రహ్మోత్సవాల వేళ పద్మశాలీల హస్తకళా వైభవానికి అత్యున్నత పీఠం దక్కుతుంది. నేతన్న చేతుల గుండా తయారైన పట్టు వస్త్రం స్వామివారి దివ్య మూర్తిని అలంకరించినప్పుడే ఆ వేడుకకు పరిపూర్ణత వస్తుందనే నమ్మకం శతాబ్దాలుగా కొనసాగుతోంది. నేత పనిని కేవలం జీవనోపాధిగా కాకుండా ఒక పవిత్రమైన యజ్ఞంలా భావించే సంస్కృతి పద్మశాలీ సొంతం. మగ్గం మీద ప్రశాంతమైన ఏకాగ్రతతో దారాలను అల్లే ప్రతి క్షణంలోనూ భగవంతుని ధ్యానం ప్రతిధ్వనిస్తుంది. సమాజానికే అలంకారాన్ని మరియు రక్షణను ఇచ్చే వస్త్రాన్ని సృష్టించే ఈ మహోన్నత వంశీయులు భక్తి మార్గంలోనూ ముందంజలో నిలిచి తమ పునీత భావాన్ని నిరూపించుకుంటున్నారు. హిందూ సంప్రదాయంలో పుట్టింటి వారు ఆడపడుచుకు సమర్పించే ఓడి బియ్యం కేవలం వస్తురూపమైన కానుక కాదు. అది అపరిమితమైన వాత్సల్యానికి, ఆశీర్వాదానికి మరియు ప్రేమానుబంధానికి నిలువెత్తు రూపం. సాక్షాత్తు లక్ష్మీస్వరూపిణి అయిన శ్రీ పద్మావతి దేవిని తమ ఇంటి ఆడపడుచుగా ఆరాధిస్తూ, ఆమె పట్ల చూపించే ఈ అపారమైన భక్తి ప్రపత్తులు సమాజంలోని ప్రతి ఒక్కరినీ మైమరిపిస్తాయి. దైవాన్ని ఆత్మీయుడిగా, అల్లుడిగా భావించి పూజించే ఇంతటి ఆధ్యాత్మిక ఉన్నత భావన పద్మశాలీల సంస్కృతిలోని గొప్పతనానికి ప్రాణం పోస్తోంది. మగ్గాల చప్పుడుతో కష్టపడి జీవించే పద్మశాలీల గుండెల్లో కొలువుదీరిన ఈ భక్తిభావం మరియు ధర్మనిరతిని చూసి నేడు సమస్త మానవాళి శిరస్సు వంచి ప్రణమిల్లుతోంది. ఆడపడుచు పుట్టింటికి అల్లుడు మామింటికి అనే ఈ పవిత్ర బాంధవ్యం జగమంతటికీ నిరంతరం ఆదర్శంగా నిలిచిపోతుంది.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా బిజినెస్

నీళ్ల బకెట్‌లో పడి చిన్నారి మృతి

-నూరారం పాండు బస్తీలో విషాదం



తెలంగాణ పత్రిక, (అక్టోబర్ 23) హైదరాబాద్ :

ఇంట్లో ఆడుకుంటున్న ఏడాదిన్నర చిన్నారి ప్రమాదవశాత్తు నీళ్ల బకెట్‌లో పడి ప్రాణాలు కోల్పోయింది. సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని పాండు బస్తీలో గురువారం సాయంత్రం ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. బిహార్‌కు చెందిన పప్పూ రవిదాస్ ఉపాధి కోసం హైదరాబాద్‌కు వచ్చి పాండు బస్తీలో నివాసం ఉంటున్నాడు. అతనితో పాటు కుమార్తె చాందిని కుమారి, మనవరాలు దివాంశి కుమారి (ఏడాదిన్నర) ఉంటున్నారు. చాందిని ఇంటి వద్దే ఉంటూ చిన్నారిని చూసుకుంటోంది. గురువారం పప్పూ రవిదాస్ పనికి వెళ్లిన సమయంలో దివాంశి ఇంట్లో ఆడుకుంటూ ప్రమాదవశాత్తు నీళ్లతో నిండిన బకెట్‌లో పడిపోయింది. చిన్నారి పరిస్థితిని గమనించిన చాందిని వెంటనే కేకలు వేయడంతో పక్కింటివారు అక్కడికి చేరుకున్నారు. వారు చిన్నారిని ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించినప్పటికీ, అప్పటికే మృతి చెందినట్లు తెలిసింది. ఈ ఘటనతో కుటుంబంలో విషాదం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

జవహర్‌నగర్ డంపింగ్ యార్డుపై ఎమ్మెల్యే మల్లారెడ్డి అమరణ నిరాహార దీక్ష!


తెలంగాణ పత్రిక, (అక్టోబర్ 23) హైదరాబాద్ :



జవహర్‌నగర్ డంపింగ్ యార్డు నుంచి వెలువడుతున్న మీథేన్ ఉద్గారాలు, కాలుష్య సమస్యల నేపథ్యంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి అమరణ నిరాహార దీక్షకు దిగనున్నట్లు వార్తా కథనం పేర్కొంది. డంపింగ్ యార్డు కారణంగా పరిసర ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. చెత్త నిర్వహణను శాస్త్రీయ పద్ధతుల్లో చేపట్టడంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఈ అంశం మరోసారి చర్చనీయాంశంగా మారింది. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి సేకరించిన చెత్తను జవహర్‌నగర్ డంపింగ్ యార్డుకు తరలిస్తుండటంతో అక్కడ వ్యర్థాలు భారీగా పేరుకుపోతున్నాయి. చెత్త కుళ్లిపోయే క్రమంలో మీథేన్ వంటి వాయువులు వెలువడుతుండటం పర్యావరణంపై ఆందోళన కలిగిస్తోంది. మరోవైపు దుర్వాసన, గాలి కాలుష్యం, భూగర్భ జలాల కలుషితంపై స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డంపింగ్ యార్డు సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ రూపొందించాలని, కాలుష్య నియంత్రణకు శాశ్వత చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. చెత్తను శాస్త్రీయంగా శుద్ధి చేయడం, తడి-పొడి వ్యర్థాలను వేరు చేయడం, పునర్వినియోగాన్ని ప్రోత్సహించడం, మీథేన్ ఉద్గారాలను నియంత్రించడం వంటి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. జవహర్‌నగర్ డంపింగ్ యార్డు సమస్య పరిష్కారంపై ఎమ్మెల్యే మల్లారెడ్డి చేపట్టనున్న అమరణ నిరాహార దీక్ష ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందనేది ఆసక్తికరంగా మారింది. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ ప్రభుత్వం సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

ఆర్జీ.1 ఏరియా జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఇంటర్ డిపార్ట్మెంటల్ క్రికెట్ పోటీలు

తెలంగాణ పత్రిక అక్టోబర్ 23 రామగుండం :



వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ రామగుండం ఏరియా-1 ఆధ్వర్యంలో శుక్రవారం జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఇంటర్ డిపార్ట్మెంటల్ క్రికెట్ పోటీలను ఆర్జీ.1 ఎస్.ఓ టు జీఎం చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్.ఓ టు జీఎం చంద్ర శేఖర్ మాట్లాడుతూ...క్రీడలు ఆడటం వలన ఉద్యోగుల్లో శారీరక దృఢత్వం పెంపొందుతుందని, కావున క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో, క్రమ శిక్షణతో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి విజయం సాధించాలని తెలిపారు. సింగరేణి సంస్థ క్రీడలకు ఎల్లప్పుడూ పెద్దపీట వేస్తుందని, రామగుండం ఏరియా నుండి ప్రతిభావంతులైన క్రీడాకారులు జాతీయ స్థాయిలో, ముఖ్యంగా కోల్ ఇండియా స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచి ఆర్జీ.1 ఏరియాకు పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ పోటీల్లో ఆర్.జి-1 పరిధిలోని వివిధ గనులు, విభాగాలకు చెందిన జట్లు పాల్గొంటున్నాయి.

మార్కోడులో పట్టా భద్రుల ఓటరు నమోదుపై టిఆర్ఎస్ ఫోకస్

అర్హులైన ప్రతి ఒక్కరు ఫారం 18 ద్వారా నమోదు చేసుకోవాలి

ఆళ్లపల్లి అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక)



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటు హక్కు కల్పించాలనే లక్ష్యంతో ఆళ్లపల్లి మండలంలోని మర్కోడు గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రేగా కాంతారావు పిలుపు మేరకు గురువారం గ్రామంలోని ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులకు ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ కోండ్రు మంజు భార్గవి ఉపాధ్యాయులను కలిసి, అర్హులైన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకున్నారా లేదా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇంకా నమోదు కాని అర్హులైన పట్టభద్రులు ఫారం-18 ద్వారా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో నమోదు చేసుకునే ప్రక్రియను వివరించి, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాయం నరసింహారావు, మాజీ జడ్పీటీసీ కొమరం హనుమంత్, ఉమ్మడి గుండాల సహకార సంఘం ఛైర్మన్ గొగ్గెల రామయ్య, మండల నాయకులు యాసరపు బాబు, పూసం ప్రసాద్, రాయపాడు వార్డు సభ్యుడు పూసం నాగేష్, యువజన నాయకుడు మిరియాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మనల్ల పోచమ్మ ప్రతిష్ట 10సం దశ ఉత్సవాలు

తెలంగాణ పత్రిక న్యూస్ పెట్టండి శేలింగంపల్లి

నియోజకవర్గం అక్టోబర్ 23.





జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు బేరి రామ్ చందర్ యాదవ్ నేతృత్వంలో నేతాజీ నగర్ కాలనీలో ఘనంగా రేణుక ఎల్లమ్మ నల్ల పోచమ్మ ఆలయం వార్షికోత్సవం పూజా మరియు అన్నదాన కార్యక్రమాలు .నేతాజీ నగర్ కాలనీలో శ్రీశ్రీశ్రీ భగవతి రేణుక ఎల్లమ్మ నల్ల పోచమ్మ ప్రతిష్ట పూర్తి చేసుకొని పది సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఆలయ ధర్మకర్త వి జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా అమ్మవారికి అభిషేకాలు పూజా కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.కాలనీ అధ్యక్షులు బేర రామచందర్ యాదవ్ యాదవ్ స్వయంభుగ వేలసిన అమ్మవారు శ్రీ భగవతి రేణుక ఎల్లమ్మ నల్ల పోచమ్మ అమ్మవారి కరుణాకటాక్షాలు అందరి మీద ఉండాలి అందరు ఆరోగ్యంతో సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలి వర్షాలు సకాలంలో పడాలి పాడిపంటలు బాగుండాలి అందరూ ఆనందంగా జీవించాలి.ఈ కార్యక్రమం లో జగదీశ్వర్ గౌడ్ ని ఘనంగా సన్మానించడం జరిగింది. వారు అంచలంచలుగా రాజకీయంగా ఉన్నత పదవులు రావాలని అమ్మవారి వేడుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ కంటెస్టడీ ఎమ్మెల్యే మారబోయిన రవికుమార్ యాదవ్, తాజా మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాగం హరిశంకర్ యాదవ్, శేఖర్ సాగర్, పులి పాటి శ్రీనివాస్, జోషి రాఘవేంద్ర శర్మ, యోగా గురువు వెంకటేష్ ముదిరాజ్ జి, కే నరసింహ యాదవ్, కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, అన్నదొర, మల్లేష్ ముదిరాజ్, సంతోష్ కుర్మా, శ్రీను కుర్మా, సత్యమ్మ, మని మేఘమాల, శారద, పుష్ప రెడ్డి, రామేశ్వరమ్మ రెడ్డి, జయా రెడ్డి, రాధా రాణి రెడ్డి, చిట్టెమ్మలాల్ రెడ్డి, రాజు, భువన్, కిషోర్ నాయిని, గణేష్, మహేష్, మరియు ప్రజా ప్రతినిధులు కాలనీ పెద్దలు మహిళా సోదరులు యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి వేడుకున్నారు

మంజీరా చెక్‌డ్యామ్‌లో విషాదం.. నీట మునిగి ఇద్దరు మృతి

పాపన్నపేట, అక్టోబర్ 23:(తెలంగాణ పత్రిక)



మంజీరా నదిలో స్నానానికి వెళ్లిన ఇద్దరు నీట మునిగి మృత్యువాత పడిన విషాద ఘటన శుక్రవారం పాపన్నపేట మండల పరిధిలోని పాడ్చన్‌పల్లి మంజీరా చెక్‌డ్యామ్ వద్ద చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులతో కలిసి సరదాగా గడిపేందుకు వెళ్లిన వారు ప్రమాదవశాత్తు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోవడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళ్తే.. చికోడ్ గ్రామానికి చెందిన మంజుల (35) గురువారం తన అక్క స్వప్న వద్దకు వచ్చారు. శుక్రవారం కుటుంబ సభ్యులంతా కలిసి స్వప్న వ్యవసాయ క్షేత్రానికి వెళ్లారు. అనంతరం సమీపంలోని పాడ్చన్‌పల్లి మంజీరా చెక్‌డ్యామ్ వద్దకు చేరుకుని స్నానం చేస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో స్వప్న కుమార్తె కంబాల ప్రీతి (14), మంజుల సహా ముగ్గురు పిల్లలు నీటిలో మునిగిపోతుండగా కుటుంబ సభ్యులు గమనించారు. వెంటనే చీరల సహాయంతో ముగ్గురు పిల్లలను రక్షించారు. అయితే మంజుల, ప్రీతి నీటిలో మునిగిపోయి ప్రాణాలు కోల్పోయారు. దీంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు కలిసి గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాలను వెలికితీశారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ పంచనామా నిర్వహించి, మృతదేహా లను పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.రెండు కుటుంబాలకు చెందిన ఇద్దరు మృతి చెందడంతో బాధిత కుటుంబలలో తీవ్ర విషాదం నెలకొంది.

ఆరుతడి పంటల వైపు దృష్టి సారించాలి





-ఎల్ నీ నో పై అప్రమత్తంగా ఉండాలి

-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 23 అక్టోబర్

జిల్లా రైతాంగం ఆరుతడి పంటల సాగు వైపు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ స్పష్టం చేశారు. శుక్రవారం నర్సాపూర్ మండలం చిన్నచింతకుంట గ్రామంలో క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. పంట పొలాలు ఎండి పోకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎల్ నీ నో పై అప్రమత్తంగా ఉండాలని,జిల్లా రైతాంగం వచ్చే రబి సీజన్ కోసం ఆరుతడి పంటల వైపు దృష్టిసారించి, నీటి అవసరం ఎక్కువగా ఉన్న వరికి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. ఎల్ నీ నో ప్రభావం వల్ల ఎండుతున్న పంటలను కాపాడుకోవాలన్నారు . ప్రత్యామ్నాయ పంటలైన కుసుమ, ఆయిల్ ఫామ్ మొదలగు పంటలకు ప్రభుత్వం సబ్సిడీతోపాటు, అనేక పథకాల ద్వారా ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఆయిల్ ఫామ్ వేయడం ద్వారా అంతర పంటల తో అధిక ఆదాయం లభిస్తుందన్నారు. ఎల్ నీ నో ప్రభావం పై అప్రమత్తత కోసం రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించబడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దేవ్ కుమార్, ఉద్యాన వన శాఖ అధికారి ప్రతాప్ సింగ్,వ్యవసాయ , ఉద్యానవన శాఖ అధికారులు ప్యాట చిన్న చింతకుంట సర్పంచ్ సరిత మహేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.